


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక


బుధవారం 21
డిసెంబర్ 2022

చైనాలో కరోనా విజృంభణ నేపథ్యంలో

## కేంద్రం కీలక నిర్ణయం!

వివరాలు 2 లో..

**న్యూఢిల్లీ:** చైనా  ఇతర కొన్ని దేశాల్లో కొవిడ్-19 మహమ్మారి మరోసారి విజృంభిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం  పంపించాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. కరోనా కొత్త వేరియెంట్లను ట్రాక్ చేసేందుకు జీనోమ్ సీక్వెన్సింగ్ సామర్థ్యాన్ని పెంచుకోవాలని, ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం నెట్‌వర్క్ ద్వారా సీక్వెన్సింగ్ చేయాలని స్పష్టం చేసింది. ఈ తరహా కసరత్తు ద్వారా దేశంలో వ్యాపించే కొత్త వేరియెంట్లను సకాలంలో



## మనల్ని చూసి జనం నవ్వుకుంటున్నారు

- ఉప రాష్ట్రపతి ధన్‌కర్

**న్యూఢిల్లీ :** పెద్దల సభగా పేరున్న రాజ్యసభలో పరిస్థితులను సామాన్యులతోపాటు ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్  కూడా జీర్ణించుకోలేకపోతున్నారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ( చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ సభ్యుల మధ్య వాగ్వాదం జరగడాన్ని ధన్‌కర్ తీవ్రంగా తప్పుబట్టారు. ఒకరి మాట వినే ఓపిక మరొకరికి ఉండటం లేదని, మనల్ని చూసి 135 కోట్ల మంది ప్రజలు నవ్వుకుంటున్నారని మండిపడ్డారు. సభ సంప్రదాయాలను పాటించాలని, సభకు ఉన్న గౌరవాన్ని కాపాడాలని సభ్యులందరినీ కోరారు.రాజస్థాన్‌లోని ఆల్వార్‌లో భారత్ జోడో యాత్ర  లో భాగంగా జరిగిన ర్యాలీలో మల్లికార్జున ఖర్గే సోమవారం మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం తేవడం కోసం కాంగ్రెస్ ఎన్నో త్యాగాలు

వివరాలు 2 లో..



# ఏపీలో రుణభారం భారీ లోటు..

## కష్టాల్లో ఖజానా, ఏజీ కార్యాలయం లెక్కలు విడుదల



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై ఏడాదికేడాది రుణ భారం పెరుగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏడు నెలల ఆర్థిక గణాంకాలు అధ్యయ నం చేస్తే రాష్ట్ర ఖజానా కష్టాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా ఏజీ కార్యాలయం అక్టోబర్ వరకు ఆర్థిక పరిస్థితిపై విడుదల చేసిన లెక్కల మేరకు భారీగా లోటు ఉన్నట్లు తేలింది. రాష్ట్ర ఆర్థికశాఖ నుంచి అందిన సమాచారం మేరకే ఈ లెక్కలు విడుదల చేయగా.. ఆదాయ, వ్యయాలు సమానంగా ఉన్నట్లు నివేదికలో చూపించడం గమనార్హం. అక్టోబర్ వరకు 1,37,368 కోట్ల రూపాయల ఆదాయం లభించినట్లు పేర్కొనగా.. ఖర్చును కూడా అంతే మొత్తంగా చూపించడం జరిగింది.. ఆదా యంలో పన్నుల రూపేణా రూ.60,814 కోట్లు రాగా.. పన్నేతర ఆదాయం రూ. 2,287 కోట్లు వచ్చింది. కేంద్రం నుంచి గ్రాంట్లు- రూపేణా రూ.20,809 కోట్లు వచ్చింది

వివరాలు 2 లో..

## కేసీఆర్‌తో పంజాబ్ సీఎం భేటీ



హైదరాబాద్, డిసెంబర్ 20 : భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీని ఏర్పాటు చేసి, జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించిన పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ సీఎం కే చంద్రశేఖర్‌రావుకు పంజాబ్ సీఎం భగవంత్‌మాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌తో మాన్ మంగళవారం భేటీ అయ్యారు. దేశ రాజకీయ పరిస్థితులతోపాటు తెలంగాణ ప్రగతి, పంజాబ్ రాష్ట్ర పాలన తదితర అంశాలపై ఇరువురు సీఎంలు చర్చించారు.అనంతరం భగవంత్ మాన్‌కు సీఎం కేసీఆర్ శాలువా కప్పి, జ్ఞాపికను బహూకరించారు. ఈ సమావేశంలో ఎంపీ సంతోష్ కుమార్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్, ఎమ్మెల్సీలు ఎస్ మధుసూదనాచారి, కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు బాల సుమన్, గువ్వల బాలరాజు, ఏ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మ, సీఎస్ సోమేశ్ కుమార్, సీఎం కార్యదర్శి భూపాల్‌రెడ్డి, మాజీ ఎంపీ ఎస్ వేణుగోపాలాచారి, సివిల్ సైప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఈడిగ ఆంజనేయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నౌకాదళం అమ్ములపొదిలోకి

# వాగిర్ సబ్‌మెరైన్

భారత నౌకాదళం అమ్ములపొదిలోకి కల్వరి విభాగం జలాంతర్గామి వాగిర్ సబ్‌మెరైన్ చేరింది. మంగళవారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఈ సబ్‌మెరైన్‌ను నేవీ అధికారులకు అప్పగించారు. కేవలం 24 నెలల వ్యవధిలో మూడవ జలాంతర్గామిని భారత నౌకాదళానికి అందించారు.

ఈ జలాంతర్గామి రాకతో ఇండియన్ నేవీ బలం పెరగనున్నదని నేవీ అధికారులు తెలిపారు. వాగిర్ 2022 ఫిబ్రవరి నుంచి సముద్ర ట్రయల్స్ ప్రారంభించింది. ఇతర జలాంతర్గాములతో పోలిస్తే అతి తక్కువ సమయంలో ఆయుధాలు, సెన్సార్ల ప్రధాన ట్రయల్స్‌ను పూర్తి చేసుకోవడం విశేషం.



వివరాలు 2 లో..




# ఏపీలో రుణభారం భారీ లోటు..



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై ఏడాదికేడాది రుణ భారం పెరుగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏడు నెలల ఆర్థిక గణాంకాలు అధ్యయ నం చేస్తే రాష్ట్ర ఖజానా కష్టాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా ఏజీ కార్యాలయం అక్టోబర్ వరకు ఆర్థిక పరిస్థితిపై విడుదల చేసిన లెక్కల మేరకు భారీగా లోటు ఉన్నట్లు తేలింది. రాష్ట్ర ఆర్థికశాఖ నుంచి అందిన సమాచారం మేరకే ఈ లెక్కలు విడుదల చేయగా.. ఆదాయ, వ్యయాలు సమానంగా ఉన్నట్లు నివేదికలో చూపించడం గమనార్హం. అక్టోబర్ వరకు 1,37,368 కోట్ల రూపాయల ఆదాయం లభించినట్లు పేర్కొనగా.. ఖర్చును కూడా అంతే మొత్తంగా చూపించడం జరిగింది.. ఆదా యంలో పన్నుల రూపేణా రూ.60,814 కోట్లు రాగా.. పన్నేతర ఆదాయం రూ. 2,287 కోట్లు వచ్చింది. కేంద్రం నుంచి గ్రాంట్లు- రూపేణా రూ.20,809 కోట్లు వచ్చింది. వ్యయానికి సంబంధించి రూ.1,37,368 కోట్లు వచ్చినట్లు చూపించగా.. అందులో రెవెన్యూ వ్యయమే రూ.1,29,981కోట్లుగా గుర్తించారు. పెట్టుబడి వ్యయంగా రూ.5,876 కోట్లు పేర్కొన్నారు.ఆదాయ, వ్యయాలను సమానంగానే చూపించినప్పటికీ లోటు మాత్రం భారీగా నమోదు అయింది. ఏడు నెలల్లో రెవెన్యూ లోటు రూ.46,071 కోట్లు రికార్డయ్యింది. ఇతర వ్యయం కోసం రూ.53,441 కోట్లు రుణంగా తీసుకున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. ఇదే మొత్తా న్ని ద్రవ్యలోటుగా కూడా నమోదు చేశారు. ఏపీలో అప్పుల భారం పెరుగుతోందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. బడ్జెట్ లెక్కల ప్రకారం 2018లో ఏపీ అప్పు రూ.2.29లక్షల కోట్లుగా ఉండగా.. ప్రస్తుతం ఆ రుణం రూ.3.98లక్షల కోట్లకు చేరిందని కేంద్ర ఆర్థికశాఖ వెల్లడించింది. అదే 2017-18లో గతంతో పోలిస్తే 9.8శాతం అప్పులు తగ్గాయని కేంద్రం పేర్కొంది. 2020-21 నాటికి అప్పులు 17.1శాతం పెరుగుదల నమోదైనట్టు తెలిపింది. ఏపీ జీడీపీలోనూ మూడేళ్లుగా అప్పుల శాతం పెరిగినట్టు వెల్లడించింది. 2014లో రాష్ట్ర జీడీపీలో అప్పుల శాతం 42.3శాతంగా ఉన్నట్టు పేర్కొన్న కేంద్ర ఆర్థికశాఖ.. 2014 తర్వాత రాష్ట్ర జీడీపీలో అప్పుల శాతం తగ్గిందని తెలిపింది.2015లో రాష్ట్ర జీడీపీలో 23.3శాతం అప్పులు ఉండగా.. 2021 నాటికి అది 36.5శాతానికి పెరిగినట్టు వెల్లడించింది. కాగా ఏడు నెలల కాలంలో రూ.53,441 కోట్లను రుణంగా తీసుకున్నట్లు ఏజీ కార్యాలయం వెల్లడించింది. ఇందులో పబ్లిక్ రుణాల ద్వారా రూ.40,245 కోట్లు సేకరించగా.. ఇతర రుణాల ద్వారా మిగిలిన నగదు సేకరించినట్లు నివేదికగా తేల్చారు. ఈ ఏడాదికి మొత్తర రుణ పరిమితి రూ.48 వేల కోట్ల వరకు ఖరారు చేయగా, ఏడు నెలల కాలంలోనే రూ.53 వేల కోట్లు దాటిపోవడం గమనార్హం.

## చైనాలో కరోనా విజృంభణ నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం!



**న్యూఢిల్లీ:** చైనా ఇతర కొన్ని దేశాల్లో కొవిడ్-19 మహమ్మారి మరోసారి విజృంభిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పంపించాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. కరోనా కొత్త వేరియెంట్లను ట్రాక్ చేసేందుకు జీనోమ్ సీక్వెన్సింగ్ సామర్థ్యాన్ని పెంచుకోవాలని, ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం నెట్‌వర్క్ ద్వారా సీక్వెన్సింగ్ చేయాలని స్పష్టం చేసింది. ఈ తరహా కసరత్తు ద్వారా దేశంలో వ్యాపించే కొత్త వేరియెంట్లను సకాలంలో పసిగట్టవచ్చునని, తద్వారా ప్రజల ఆరోగ్యం దృష్ట్యా అవసరమైన చర్యలు తీసుకోవచ్చునని ప్రకటనలో కేంద్రం పేర్కొంది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ సెక్రటరీ రాజేష్ భూషన్ రాష్ట్రాలకు సమాచారం ఇచ్చారు. మరోవైపు ఎన్‌సీడీసీ (నేషనల్ సెంట్రల్ ఫర్ డిసీజ్ కంట్రోల్), ఐసీఎంఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్)లకు కేంద్ర వైద్య మంత్రిత్వశాఖ లేఖ కూడా రాసింది. చైనాతోపాటు జపాన్, అమెరికా, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, బ్రెజిల్‌లో కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ రెండు సంస్థలను అప్రమత్తం చేసింది.కాగా చైనాలో కరోనా కేసులు మరోసారి విజృంభిస్తున్నాయి. జీరో-కొవిడ్ పాలసీ లాక్‌డౌన్ ఆంక్షలు ఎత్తివేయడం ఇందుకు కారణమైంది. ఈ పరిణామంపై అమెరికా ఇప్పటికే హెచ్చరించింది. యూఎస్ సెంటర్ ఫర్ డిసీస్ అండ్ ప్రివెన్షన్, ఇతర హెల్త్ ఏజెన్సీలు ఆందోళనలు వ్యక్తం చేశాయి. కొవిడ్-19 కొత్త వేరియెంట్లతో అత్యవసర పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్నాయని హెచ్చరించింది.

## మనల్ని చూసి జనం నవ్వుకుంటున్నారు : ఉప రాష్ట్రపతి ధన్‌కర్



**న్యూఢిల్లీ :** పెద్దల సభగా పేరున్న రాజ్యసభలో పరిస్థితులను సామాన్యులతోపాటు ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్ కూడా జీర్ణించుకోలేకపోతున్నారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ( చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ సభ్యుల మధ్య వాగ్వాదం జరగడాన్ని ధన్‌కర్ తీవ్రంగా తప్పుబట్టారు. ఒకరి మాట వినే ఓపిక మరొకరికి ఉండటం లేదని, మనల్ని చూసి 135 కోట్ల మంది ప్రజలు నవ్వుకుంటున్నారని మండిపడ్డారు. సభ సంప్రదాయాలను పాటించాలని, సభకు ఉన్న గౌరవాన్ని కాపాడాలని సభ్యులందరినీ కోరారు.రాజస్థాన్‌లోని ఆల్వార్‌లో భారత్ జోడో యాత్ర లో భాగంగా జరిగిన ర్యాలీలో మల్లికార్జున ఖర్గే సోమవారం మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం తేవడం కోసం కాంగ్రెస్ ఎన్నో త్యాగాలు చేసిందని, బీజేపీ కనీసం ఓ శునకాన్ని అయినా పోగొట్టుకోలేదని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై రాజ్యసభలో బీజేపీ సభ్యులు మంగళవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖర్గే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కానీ కాంగ్రెస్ అందుకు ససేమిరా అంది. సభ ప్రారంభ సమయంలో ఈ విధంగా ఇరు పక్షాలు వాగ్వాదానికి దిగడంతో గందరగోళం ఏర్పడింది.ఈ నేపథ్యంలో జగదీప్ ధన్‌కర్ మాట్లాడుతూ తీవ్ర నైరాశ్యం, అసంతృప్తి వ్యక్తం చేశారు. సభా మర్యాదలను పాటించాలని బీజేపీ, కాంగ్రెస్ సభ్యులను కోరారు. అభిప్రాయాలను తెలియజేయడానికి ఇరు పక్షాలకు ఈ సభ ఓ గొప్ప వేదిక అని తెలిపారు. బయట జరిగే ప్రతి విషయాన్నీ ఈ సభ గుర్తించాలని, ప్రతిబింబించాలని తెలిపారు. ఈ సభలో మాట్లాడే ప్రతి మాటకు గొప్ప విలువ ఉంటుందన్నారు. ఏ విషయాన్ని ప్రస్తావించాలన్నా ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలన్నారు. ఖర్గే క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్న బీజేపీ సభ్యులను మందలించారు. ఇది చెడు దృష్టాంతంగా నిలుస్తుందన్నారు. ఇటువంటి ప్రవర్తన పార్లమెంటుకు చెడ్డ పేరు తెస్తుందన్నారు. అందరినీ ఉద్దేశించి చైర్మన్ చేసే వ్యాఖ్యలను సైతం జీర్ణించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత బాధాకరమైన పరిస్థితిలో మనం ఉన్నాం? అని వాపోయారు."నన్ను నమ్మండి... మనల్ని చూసి 135 కోట్ల మంది నవ్వుకుంటున్నారు. వారు ఆవేదన చెందుతున్నారు, మనం ఒకరి మాటను మరొకరం వినలేమని భావిస్తున్నారు" అని చెప్పారు. సభలో పరిస్థితి కాస్త సద్దుమణగడంతో రాజ్యసభ నేత, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ (%్రాఅఎబంష్ట్ర +శీఝశ్రీ%)ను పిలిచి, సంబంధిత అంశాలను లేవనెత్తాలని, ఎంపీలను ఉద్దేశించి మాట్లాడాలని కోరారు.పీయూష్ గోయల్ మాట్లాడుతూ, ఖర్గే అభ్యంతరకరమైన భాషను ప్రయోగించారన్నారు. ఖర్గే చేసిన వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని, ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన ఉపయోగించిన భాష ఆయన ఆలోచనలను, అసూయను ప్రతిబింబిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆమోదించలేదని ఆయనకు అసూయగా ఉండి ఉండవచ్చునన్నారు. అటువంటి అభ్యంతరకరమైన భాషను మాట్లాడటం ఈ సభకు అవమానకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఖర్గే స్పందిస్తూ, పార్లమెంటు వెలుపల చేసిన వ్యాఖ్యలపై సభలో చర్చించరాదన్నారు. క్షమాపణ చెప్పేందుకు తిరస్కరించారు.

## దిగ్విజయ్ సింగ్ వచ్చే వరకు ఆగుదాం,



**న్యూఢిల్లీ,** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న విభేధాలు, వర్గ పోరును పరిష్కరించే బాధ్యతను పార్టీ అధిష్టానం దిగ్విజయ్ సింగ్‌కు అప్పగించిన నేప థ్యంలో ఆయన వచ్చేవరకు వేచిచూద్దామంటూ సీని యర్ నేత వి. హనుమంత రావు అన్నారు. పార్టీలోని సీనియర్లను ఉద్దేశించి మాట్లాడుతూ అందరితో పరి చయాలున్న దిగ్విజయ్ సింగ్ అందరికీ న్యాయం చేస్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ టీపీసీసీ కార్య వర్గం కూర్పులో ఒరిజినల్ కాంగ్రెస్‌వాదులకు అన్యాయం జరిగిందని వ్యాఖ్యానించారు. కమిటీలో స్థానం కల్పించినవారిని తీసేయాలనో, రాజీనామాలు చేయాలనో తాము కోర లేదని, తరతరాలుగా జెండా మోసినవాళ్లకు స్థానం కల్పించాలని మాత్రమే కోరుతున్నామని వీహెచ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం పార్టీలో నెలకొన్న సంక్షోభ పరిస్థితులను చక్కదిద్దేందుకు అధిష్టానం నియమించిన దిగ్విజయ్ సింగ్ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఇంచార్జిగా పనిచే శారని, ఆయనకు రాష్ట్రంలోని పరిస్థితులపై అవగాహన ఉందని వీహెచ్ అన్నారు. అన్యాయ నికి గురైనవాళ్లకు ఆయన న్యాయం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. హైకమాండ్‌లో కదలిక వచ్చిన నేపథ్యంలో సీనియర్లు, అసంతృప్తులు తలపెట్టిన సమావేశాన్ని రద్దు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇలాంటి సమావేశాలతో పార్టీకి నష్టం జరుగుతుందని అన్నారు. అందుకే దిగ్విజయ్ సింగ్ వచ్చేవరకు ఆగి, అన్ని సమస్యలను ఆయనకే చెప్పుకుందామని వీహెచ్ పిలుపునిచ్చారు

## కృష్ణా జల వివాదాలకు ముగింపు.. 6న కృష్ణా బోర్డు కీలక సమావేశం

అమరావతి, : రిజర్వాయర్స్ మేనేజ్ మెంట్ కమిటీ (జలాశయాల నిర్వహణ కమిటీ %--% ఆర్ఎంసీ) ఆమోదించిన తీర్మానాలను అమోదించి కార్యాచరణ చేపట్టేందుకు కృష్ణా బోర్డు నిర్ణయించింది. ఈ మేరకు ఆర్ఎంసీ తీర్మానాల ఆమోదమే అజెండాగా జనవరి 6న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) 17వ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి హాజరు కావాల్సిందిగా కోరుతూ రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ ఉన్నతాధికారులకు కృష్ణా బోర్డు చైర్మన్ ఎం.పీ సింగ్ లేఖ రాశారు. కృష్ణా జలాల్లో వాటాలు, హక్కులు, వినియోగంపై రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరించేందుకు ఈ ఏడాది మే 10న కృష్ణా బోర్డు ఆర్ఎంసీని ఏర్పాటు చేసింది. కృష్ణా బోర్డు సభ్యుడు రవికుమార్ పిళ్లై అధ్యక్షతన ఏర్పాటయిన కమిటీలో రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఈఎన్సీ)లు, జెన్ కో డైరెక్టర్లు సభ్యులుగా ఉన్నారు. ఒక వైపు రెండు రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, మరో వైపు మధ్యవర్తిగా కృష్ణా బోర్డు..త్రిసభ్య కమిటీగా ఏర్పాటయిన ఆర్ఎంసీలో తీసుకున్న నిర్ణయాలను కార్యాచరణకు తీసుకొచ్చి వివాదాలకు ముగింపు పలకాలని నిర్ణయించారు. కార్యాచరణ మాత్రం ముందుకు సాగలేదు. ఆర్ఎంసీ సమావేశాలను ఇప్పటివరకు ఆరుసార్లు ఏర్పాటు చేసినా సభ్యుల గైర్హాజరు, ఏకాభిప్రాయం సాధ్యం కానందున నిర్దిష్టమైన నిర్ణయాలకు అవకాశం లేకుండా పోయింది.

## కేసీఆర్ న్యూట్రిషన్ కిట్

**అందిస్తున్న పోషకాహారం విలువ రూ.1,962**
**50 కోట్లతో పథకం అమలు..**
**ఒక్కొక్కరికి రెండుసార్లు పంపిణీ**
**తొలుత ఎనీమియా అధికంగా ఉన్న తొమ్మిది జిల్లాల్లో కిట్ల పంపిణీ**
**1.25 లక్షల మందికి లబ్ధి.. నేడు ప్రారంభించనున్న మంత్రి హరీశ్‌రావు**



**హైదరాబాద్, డిసెంబర్ 20 :** రాష్ట్రంలో స్త్రీ, శిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గర్భిణుల కోసం మరో పథకాన్ని అమలు చేయనున్నది. ఇప్పటికే కేసీఆర్ కిట్ అందజేస్తున్న ప్రభుత్వం తాజాగా గర్భిణులకు పౌష్టికాహార కిట్‌ను అందజేయనున్నది. ఇందులో రూ.1,962 విలువైన మరింత బలవర్ధకమైన పోషకాహారాన్ని అందించాలని నిర్ణయించింది. ఇందుకు రూ.50 కోట్లు ఖర్చు చేయనున్నది. ఒక్కొక్కరికి రెండుసార్లు ఈ కిట్‌ను అందించనున్నారు. ఈ పథకాన్ని బుధవారం నుంచి అమలు చేయనున్నారు. గర్భిణుల్లో రక్తహీనతను అరికట్టడం, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఎదగడం, తల్లి ఆరోగ్యం పరిపుష్టిగా ఉండటం లక్ష్యంగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌కు ప్రభుత్వం రూపకల్పన చేసింది. ముందుగా రక్తహీనత అధికంగా ఉన్న తొమ్మిది జిల్లాల్లో ఈ కిట్లు పంపిణీ చేస్తారు. కిట్ల పంపిణీని కామారెడ్డి కలెక్టరేట్ నుంచి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య మంత్రి హరీశ్‌రావు, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి కలిసి వర్చువల్ మోడ్‌లో ప్రారంభించనున్నారు. ఇదే సమయంలో మిగతా 8 జిల్లాల్లో జరిగే కార్యక్రమంలో స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.

**ఒక్కో కిట్ ధర రూ.1,962**

ప్రొటీన్స్ , మినరల్స్ , విటమిన్లు అధికంగా ఉండే పోషకాహారం ద్వారా రక్తహీనతను తగ్గించడం, హిమోగ్లోబిన్ శాతం పెంచడం ఈ కిట్ల లక్ష్యం. ఒకో కిట్‌కు ప్రభుత్వం రూ.1,962 ఖర్చు చేయనున్నది. మొదటి కిట్‌ను 13-27 వారాల మధ్య జరిగే రెండో ఏఎన్‌సీ సమయం లో, రెండోకిట్‌ను 28-34 వారాల మధ్య చేసే మూడో ఏఎన్‌సీ చెకప్ సమయంలో ఇవ్వనున్నారు. దాదాపు 1.25 లక్షల మంది గర్భిణులకు పథకం ఉపయోగపడనున్నది. మొత్తంగా రెండున్నర లక్షల కిట్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. 9 జిల్లాల్లోని 231 ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో కిట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు.

**ఎనీమియా నుంచి విముక్తి..**

రక్త హీనత (ఎనీమియా) ను నివారించడం వల్ల ప్రసూతి మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న అనేక చర్యల కారణంగా ప్రసూతి మరణాల రేటు 92 నుంచి 43కు తగ్గింది. ఈ సంఖ్యను మరింత తగ్గించేందుకు ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్ పథకాన్ని అమలు చేస్తున్నది.

**కేసీఆర్‌కిట్, న్యూట్రిషన్‌కిట్ నేపథ్యం ఇదీ..**

ఏజెన్సీ ప్రాంతాల్లో మహిళలు తీవ్రమైన రక్తహీనతను ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ సమస్యను అధిగమించేందుకు దేశంలో అత్యుత్తమ విధానాన్ని అనుసరిస్తున్న రాష్ట్రాల్లో అధ్యయనానికి మహిళా ఐఏఎస్ అధికారుల బృందాన్ని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పంపించారు. సీఎంవో కార్యదర్శి స్మితా సభర్వాల్, స్త్రీ, శిశు సంక్షేమశాఖ కమిషనర్ దివ్యా దేవరాజన్, ప్రస్తుత విద్యాశాఖ కార్యదర్శి, పూర్వ వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తూ సహా 8 మంది మహిళా ఐఏఎస్ అధికారులు తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో పర్యటించారు. వారి సిఫారసు మేరకు దేశంలో ఎక్కడాలేనివిధంగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌ను రూపొందించారు. కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ గర్భిణులకు వరంగా మారనున్నది.

బిడ్డ కోసం కేసీఆర్ కిట్.. తల్లికోసం న్యూట్రిషన్ కిట్

తల్లి బాగుంటే ఇల్లు బాగుంటుంది. పిల్లలు బాగుంటే భావి భారతం బాగుంటుంది. తల్లీబిడ్డ సంరక్షణ కోసం సీఎం కేసీఆర్ దేశంలో ఎకడా లేనివిధంగా మన రాష్ట్రంలో పథకాలు ప్రారంభించి, విజయవంతంగా అమలు చేస్తున్నారు. బిడ్డ సంరక్షణ కోసం కేసీఆర్ కిట్.. తల్లి సంరక్షణ కోసం న్యూట్రిషన్ కిట్ అందిస్తున్నారు. న్యూట్రిషన్ కిట్.. పౌష్టికాహారాన్ని అందించి, తల్లీబిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం అందించనున్నది.

వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



## అసెంబ్లీ ఎన్నికల తొలి జాబితాను ప్రకటించిన జేడీఎస్



**బెంగళూరు** రానున్న శాసనసభ ఎన్నికల్లో పోటీచేసే తమ పార్టీ అభ్యర్థుల తొలి జాబితాను జేడీఎస్ ప్రకటించింది. ఎన్నికలు వచ్చే యేడాది ఏప్రిల్‌లో జరిగే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. ఈ లెక్కన నాలుగు నెలలు ముందుగానే అభ్యర్థుల పేర్లను జేడీఎస్ ప్రకటించడం విశేషం. బెంగళూరులోని పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఈ జాబితాను మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి విడుదల చేశారు. అన్ని వర్గాలకు తొలి జాబితాలో సముచిత ప్రాతినిధ్యం కల్పించామని, గెలిచే గుర్రాలనే బరిలోకి దించామని చెప్పారు. తక్షణం ఎన్నికల ప్రచారం చేపట్టి నిత్యం ప్రజల్లోనే ఉండాలని పార్టీ అభ్యర్థులకు ఆయన సూచించారు. తన కుమారుడు నటుడు నిఖిల్ కుమారస్వామి రామనగర నుంచి పోటీచేస్తారని పేర్కొన్నారు. తన సతీమణి అనితా కుమారస్వామి ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయబోవడం లేదన్నారు. తాను తిరిగి చెన్నపట్టణ నియోజకవర్గం నుంచే బరిలోకి దిగుతానని తెలిపారు. తొలి జాబితాలో నలుగురు మహిళలకు అవకాశం కల్పించామన్నారు. అనివార్యమైతే తప్ప చివరి క్షణంలో అభ్యర్థుల మార్పు ఉండదని ఆయన స్పష్టం చేశారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడతో పాటు పార్టీ పార్లమెంటరీ బోర్డు ఈ అభ్యర్థుల జాబితాకు ఆమోద ముద్ర వేసిందన్నారు.

## కేటీఆర్ మాట్లాడుతున్న భాషను విన్న తెలంగాణ ప్రజలుఅసహించుకుంటున్నరు....

**నల్లగొండ జిల్లా బిజెపి మీడియా కన్వీనర్ పాలకూరి రవిగౌడ్....**

**నలగొండ జిల్లా వార్త మిర్రర్...**



కరీంనగర్ లో మొన్న జరిగిన ఐదవ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభలో కరీంనగర్ కు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చిన విషయం మా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ్మ రెడ్డి స్పష్టంగా చెప్పారు అయిన కూడా తెలంగాణ రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తన డ్రామా చేష్టలతో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ పై అహంకార పూరితమైన మాటలు మాట్లాడటం సరికాదు అని బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్ అన్నారు. ఈ రోజు తన కరీం నగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలు ఆశీర్వాదం తో గెలిచిన నాయకుడు బండి సంజయ్ కుమార్ , మరి ఒక పార్లమెంట్ సభ్యులు అనే గౌరవం కూడా కే టీ ఆర్ కు లేకుండా తన నోటికి ఎంత మాట వస్తే అంతా మాట అనడం సమజసం కాదు, చెప్పుతో కొడతా అనడం మీ కుటుంబ సభ్యులకే చెల్లుబాటు అవుతుందేమో, కానీ తెలంగాణ ప్రజలు మీ కుటుంభం ను చూసి అసహించుకుంటున్నారు అని అన్నారు.లిక్కర్ కేసులో, డ్రగ్స్ కేసులో ,వున్న మీరు ప్రూవ్ చేసుకోవాలి కానీ మాట్లాడిన వాళ్ళపై నోరు పడేసుకున్ టున్న మీ కుటుంభం కు తెలంగాణ ప్రజలు సమాధి చేసే రోజు దగ్గర్లోనే వున్నాయి అని హెచ్చరిస్తున్నాము అని పాలకూరి రవి గౌడ్అన్నారు.

# ఫుట్ పాత్ నిర్మాణం వద్దు పద్మ వంశీ హ్యాండ్లూమ్స్ వర్తక వ్యాపారులుమంత్రి కి నివేదిక

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్

మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్నగర్ డివిజన్ కొత్తపేట నుండి దిల్సుక్నగర్ వెళ్లే రహదారిలో ఫుట్పాత్ నిర్మాణ పనులు చేపట్టకూడదని పద్మ వంశీ హ్యాండ్లూమ్స్ వర్తక వ్యాపారస్తులు ఈరోజు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి నివేదిక పత్రాన్ని అందజేశారు మా వ్యాపారాలు దెబ్బతింటాయని ఇది తక్షణమే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ బిఆర్ఎస్ అధ్యక్షులు బోయిని మహేందర్ యాదవ్ బేరా బాలకిషన్ లోకసాని కొండల్ రెడ్డి ధర్పల్లి అశోక్ పరుపల్లి దయాకర్ రెడ్డి గోని శ్రీనివాస్ గౌడ్ పద్మ వంశీ హ్యాండ్లూమ్స్ వర్తక



వ్యాపార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థులకు వసతులు కల్పించండి ఎన్ ఎస్ యు ఐ నాయకులు



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్

బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ వర్డ్ నాదర్గుల్లో జిల్లా పరిషత్ పాఠశాలలో యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాఠశాలలో పర్యటించడం జరిగింది. పాఠశాలలోని విద్యార్థులతో వసతుల గురించి చర్చించడం జరిగింది. తాగడానికి నీళ్లు లేక మరుగుదొడ్లు ఉన్న ఉపయోగంలో లేక అవస్థలు పడుతున్న విద్యార్థులకు వెంటనే ఈ యొక్క పాఠశాలలకు వసతులు కల్పించాల్సిందిగా యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు రంజిత్ దీక్షిత్ రోహిత్ శ్రీశైలం సందీప్ రెడ్డి వరుణ్ రెడ్డి శ్రీశైలం అజయ్ జనార్ధన్ హరి వెంకటేష్ చందు తదితరులు పాల్గొన్నారు.


## గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గా పంతాంగి మాధవి పదవీ స్వీకారం



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్

మహేశ్వరం నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గా పదవీ స్వీకారం చేసిన పంతాంగి మాధవి ఇట్టి కార్యక్రమాన్ని హాజర్ అయిన మీర్పేట్ మేయర్ దుర్గ డీప్ లాల్ చౌహాన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి బడంగ్పెట్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేకర, మీర్ఫెట్ బడంగపెట్ కార్పొరేటరలు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## దయాగుణం చాటుకున్న అనిత దయాకర్ రెడ్డి



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్

ఈ రొజు సరూర్నగర్ డివిజన్ మాజి కార్పొరేటర్ రంగారెడ్డి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జెనెరల్ సెక్రటరీ పారుపల్లి అనితా దయాకర్ రెడ్డి నిరుపేద కుటుంబానికి చెందిన ఎస్.వెంకట్ కుమార్ కి లా ఎన్రోల్మెంట్ కర్చుల నిమిత్తం 21000/- రుపాయల చెక్ ని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో సరుర్ నగర్ డివిజన్ జెనెరల్ సెక్రటరీ మంచినీళ్ల సుదర్శన్ ముదిరాజ్ మరియు డివిజన్ ట్రెజరీ తాడికొండ రాఘవేంద్ర గుప్తా సినియర్ మహిళా నాయకురాలు సుధా తదితరులు పాల్గొన్నారు

## జీరో జీఎస్టీ ఉద్యమానికి రాజ్యసభ సభ్యులు ఎం.ఎం. అబ్దుల్లా మద్దతు



-మీరు గొప్ప ఉద్యమం చేస్తున్నారని ప్రశంస

-చేనేత మహా వస్త్ర లేఖ పై సంతకం

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్

జీఎస్టీ ఉద్యమానికి రాజ్యసభ సభ్యులు ఎంఎం అబ్దుల్లా మద్దతు తెలిపి చేనేత మహా వస్త్ర లేఖ పై సంతకం చేశారు. ఈ సంధ్భంగా ఎంపి మాట్లాడుతూ రాజ్యసభలో స్పెషల్ మెన్షన్ ఇస్తానని ప్రధాని ఆర్థిక మంత్రులకు ఉత్తరాలు రాస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి నేత చేనేత విభాగం అధ్యక్షుడు యర్రమాద వెంకన్న నేత ప్రజాస్వామ్య విభాగం అధ్యక్షులు బోల్ల శివశంకర్ నేత మీడియా విభాగం అధ్యక్షులు అవ్వారి భాస్కర్ నేత పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజకు కృష్ణారెడ్డికి ఆహ్వానం



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్

మహేశ్వరం నియోజక వర్గం మహేశ్వరం మండలం నందు పల్లి గ్రామ సర్పంచ్ కిష్టయ్య స్వామి ఈనెల 23వ తేదీన నిర్వహిస్తున్న అయ్యప్ప స్వామి మహా పడిపూజకు ముఖ్యఅతిథిగా మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పాండు యాదవ్ రాజు శ్రీనివాస్ రెడ్డి హనుమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి గ్రామానికి తరలింపు



చిట్యాల ఎస్సై చొరవ

చిట్యాల : వార్త మిర్రర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఒక మతిస్థిమితం లేని దిగంబర వ్యక్తి ప్రత్యక్షమయ్యాడు. అతనిని చూసిన ప్రజలు, మహిళలు అవాక్కయ్యారు. మంగళవారం జరిగిన ఈ ఉదంతంతో మండల ప్రజలు విస్మయానికి గురి అయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ అతని వద్దకు వెళ్లి వివరాలు సేకరించేందుకు ప్రయత్నించడం గమనార్హం. వివరాలు సేకరిస్తున్న క్రమంలో ఒక టాటా మ్యాజిక్ వాహన డ్రైవర్ వివరాలు ఇవి అని తెలపడంతో అతని బంధువులకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. అతడి పేరు రమేష్ అని అతడు పీజీ దాకా చదువుకున్నట్లు కొందరు తెలిపారు. దాంతో టాటా మ్యాజిక్ ఎక్కించి వెలిశాలకు తరలించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ ని స్థానికులు అభినందించడం విశేషం.

## ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య



యాదాద్రి వార్త మిర్రర్ :

భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనయుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి వర్ధంతి సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి పండ్లు పంపిణీ చేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య ఈ కార్యక్రమంలో తుర్కపల్లి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీర వేణుగోపాల్ కి మాతృవియోగం నివాళులర్పించిన.రామ్మోహన్ గౌడ్



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...

ఎల్ బి నగర్ నియజకవర్గం కర్మాన్ ఘాట్ కు చెందిన చీర వేణుగోపాల్ మాతృమూర్తి చీర పార్వతమ్మ 71 సంవత్సరాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న సోమవారం సాయంత్రం పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ తెరాస పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఈ రోజు ఉదయం కర్మాన్ ఘాట్ లోని వారి నివాసానికి వెళ్ళి పార్వతమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం కుమారుడు చీర వేణుగోపాల్ ని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్బంలో నివాళులు అర్పించిన వారిలో శాసనమండలి సభ్యులు ఎగ్గే మల్లేశం కురుమ గారు చీర శ్రీనివాస్ శివ గౌడ్ జగదీష్ గౌడ్ శ్రీదర్ చేగొని మల్లేష్ గౌడ్ ఓంప్రకాష్ తదితరులున్నారు .

## క్రికెట్ టోర్నమెంట్స్ నీ ప్రారంభించాలని క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వినతి



రాష్ట్ర సాగర సంఘంఅధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్

తెలంగాణ సగర యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభించడానికి హాజరుకావాలని క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ని ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ ఈనెల 22 23 24 నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ ని నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో గౌరక్క సత్యం మార్క సురేష్ నేర్లకంటి నరేందర్ సతీష్ దిండి లక్ష్మయ్య రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పూజ లో చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్

ఈరోజు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప లో నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు అయ్యప్ప స్వామి పాల్గొన్నారు.

బుధవారం 21 డిసెంబర్ 2022 వార్తా మిర్రర్

# ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీపీఐ డిమాండ్..

**-సీపీఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా,వినతి అందజేత.**

**సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్**

ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మండల కేంద్రంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని రేషన్ కార్డులు లేని పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు అందజేయాలన్నారు. ఇల్లు లేని వారికి ఖాళీ స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. అలాగే పోడు భూము, సాగుభూమి చేసుకుంటున్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని వివరించారు.అన్ని గ్రామాలలో కోతుల బెడద నుండి ప్రజలను కాపాడాలని పేర్కొన్నారు.కల్లుగీత కార్మికులందరికీ మోటార్ సైకిల్ అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య యాదవ్,రాష్ట్ర సమితి సభ్యులు కురిమిద్దె శ్రీనివాస్, సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, పొట్ట శంకరయ్య,వీరమల్ల యాదయ్య,ముత్యాల అంజయ్య,సుర్వి నరసింహ, పొట్ట సత్యం, కురిమిద్దె కలమ్మ, పల్లె మల్లారెడ్డి,కందుల లింగమ్మ,బైకని రాజు,దుబ్బాక సంజీవ,ఇరుగుదిండ్ల ఇదయ్య, గడ్డం యాదయ్య, పందుల యాదగిరి, కొండూరి మల్లేష్, పద్మ, కప్పల నరసింహ తదితరులు పాల్గొన్నారు



## నాదర్ గుల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పర్యటించిన మేయర్



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ నాదర్ గుల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పర్యటించిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ గూడెపు ఇంద్రసేన తోట శ్రీధర్ రెడ్డి ఏఈఈ రాంప్రసాద్ రెడ్డి పెద్దబావి వెంకట్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుబాన్ యాదవ్ వరుణ్ రెడ్డి వెంకటేష్ గౌడ్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## సగర జాతి సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం

**రాష్ట్ర సగర సంఘం కోశాధికారి సందుపట్ల రామ్ సాగర్**

**యాదాద్రి వార్త మిర్రర్**



తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సగరుల సంఘటితాన్ని. చాటాలని అన్ని రంగాల్లో వెనుకబాటుకు లోనవుతున్న సగర జాతి హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని అన్నారు సగర జాతిని గుర్తించని రాజకీయ పార్టీలకు రానున్న ఎలక్షన్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. రాజకీయంగా తమ కులానికి ప్రాధాన్యత కల్పించిన రాజకీయ పార్టీలకే మద్దతు ప్రకటిస్తామని తెలియజేశారు సందుపట్ల రామ్ సాగర్

## అయ్యప్ప స్వామి నామస్మరణతో మారు మ్రోగిన తుక్కుగూడ



**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...**

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల లో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయము జన్నాయగూడ ఆవరణలో నిర్వహించిన శ్రీ. అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అయ్యప్ప మాల ధరించిన అయ్యప్ప స్వాములు కఠినమైన దీక్షను అయ్యప్ప స్వామి కరుణించి వారందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని అయ్యప్ప స్వామిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి తుక్కుగూడ మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షులు . జై లక్ష్మయ్య కౌన్సిలర్స్ రెడ్డిగల్ల సుమన్ బాదావత్ రవి నాయక్ సప్పిడి లావణ్య రాజు బూడిద తేజస్విని శ్రీకాంత్ మార్కెట్ యాడ్ డైరెక్టర్ బాట సురేష్ యూత్ అధ్యక్షులు సామెల్ రాజు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ ,డైరెక్టర్ ఉద్యమ నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు..

## అన్ని వర్గాల ప్రజల అభివృద్దే ప్రధాన లక్ష్యం



**ఎంపీపీ కృపేష్**

**ఇబ్రహీంపట్నం, వార్త మిర్రర్ 20 :**

ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని వెలిమినేడు(మేటిల్ల)గ్రామంలో ని ఎస్సీ కమ్యూనిటీ హాల్ మిగులు నిర్మాణానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో డిఎంఎఫ్ ఫండ్ ద్వారా 6 లక్షల నిధుల ప్రొసీడింగ్ మంజూరు చెయ్యడంతో పాటు ఇబ్రహీంపట్నం మండల అభివృద్ధికి 1.40కోట్లు నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు మంచిరెడ్డి కిషన్ రెడ్డికి మంగళవారం కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వైస్ ఎంపీపీ మంచి రెడ్డి ప్రతాప్ రెడ్డి ,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పూర్తి ఇండ్ల నిర్మాణానికి సహాయం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



**తలకొండపల్లి వార్తా మిర్రర్ డిసెంబర్ 20**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్మాణం అవుతున్న 50 పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఈరోజు నిరుపేద కుటుంబానికి చెందిన కల్వకోల్ నారాయణ ఇంటి నిర్మాణానికి సిమెంట్, ఇటుక, డేస్ట్, తన ట్రస్ట్ ద్వారా ఇప్పించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన కల్వకోల్ నారాయణ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అజీజ్ నా యకులు వద్దే రాజు తదితరులు పాల్గొన్నారు..



## వృధాగా పోతున్న త్రాగునీరు

**చిట్యాల వార్త మిర్రర్:**

నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మున్సిపాలిటీ ఐదో వార్డు దుబ్బాక రవీందర్ రెడ్డి ఇంటి సమీపంలో సాగర్ నీటి నల్ల కు బిరడ లేక మీరు వృధాగా డ్రైనేజీలో కలుస్తుంది....... మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు,పట్టించుకోకపోవడంతో బిరడ బిగించలేకపోయారు.... తక్షణమే సాగర్ నీటి నల్లకు బిరుడ బిగించాలని కాలనీవాసులు కోరారు.



## ఆలేటి వెంకటయ్య పార్థ దేహానికి నివాళులర్పించిన



**బిజెపి నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్**

**యాదాద్రి వార్త మిర్రర్ :**

నాగోల్ పవన్ సాయి హాస్పిటల్ ఎండి ఆలేటి శ్రీనివాస్ తండ్రి అలటి వెంకటయ్య పార్థ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంతిమయాత్రలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్..

## పెద్ద చెరువు నందు వాకర్లకు, వీక్షకులకు సకల సౌకర్యాలు కల్పన



**-కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**

**మన్సూరాబాద్ వార్త మిర్రర్ :**

మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్, పెద్ద చెరువును సుందరీకరణ చేయడం నేపథ్యంలో వాకర్లకు, వీక్షకులకు సకల సౌకర్యాలు, హంగులతో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెరువు చుట్టూ కట్ట పై ఫెన్సింగ్ నిర్మాణం, రాత్రి వేళల్లో కూడా ఎటు చూసిన వెలుతురు ఉండేలా హైమాస్ట్ లైటింగ్ ఏర్పాటు, చెరువు ప్రాంగణంలో పరిశుభ్రంగా ఉండేలా చర్యలు, ఆహ్లాదకరమైన వాతావరణంలో వీక్షకులు వీక్షించే విధంగా ఆ ప్రాంతాన్ని తీర్చి దిద్దుతామని అక్కడ పనులకు ఉపయోగించుకునే సామగ్రి నాణ్యతను పరిశీలించడం జరిగిందని అన్నారు.

## రాందాస్ పల్లి లో ఉచిత పశు వైద్య శిబిరం



**ఇబ్రహీంపట్నం, వార్త మిర్రర్ డిసెంబర్ 20:**

ఇబ్రహీంపట్నం పరిధిలోని రాందాస్ పల్లి గ్రామములో పశువైద్య

మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యములో మంగళవారం ఉచిత పశు వైద్య శిశిరము నిర్వహించడం జరిగింది.

ఈ శిభిరము నందు 15 పశువులకు గల్ల కోశ వ్యాధులకు చికిత్స చేయడం జరిగింది. 35 పశువులకు సాదారణ చికిత్సలు, 14 పశువులకు చూడి నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగింది. 46 కోడెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుడు మల్లేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు. పశువైద్య సిబ్బంది డాక్టర్ పి.సురేందర్,కె. ప్రసూన్. జే.వి. గోపాల పాత్ర జగర్, ప్రక్షణ, విష్ణు తదితరులు పాల్గొన్నారు. ఉచితంగా మందులు అందజేసిన వివిధ కంపెనీల ప్రతినిధులకు పశువైద్య సిబ్బంది కృతజ్ఞతలు తెలయజేసారు.

## విద్యారంగాన్ని గాలికి వదిలేసిన తెలంగాణ.రాష్ట్ర ప్రభుత్వం

పరకాల : వార్త మిర్రర్



పరకాల పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ. పరకాల పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం వెంటనే అమలు చేయాలన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైమర్ స్కూల్లో 1 తరగతి నుండి 5 తరగతి వరకు ఒకే టీచర్ ఉంటున్నారు దీనివల్ల విద్యార్థులు చదువు దూరం అవుతున్నారు ప్రైమరీ స్కూల్లో అన్నం తిన్న తర్వాత కనీసం వాటర్ లేని పరిస్థితి స్కూల్లో ఉందన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు మడికొండ ప్రశాంత్ ,విష్ణు, అజయ్, ఈశ్వర్, మహేష్, ప్రణీత్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఖర్గే చేతిలో ఉందా, గాంధీ కుటుంబ నియంత్రణలో ఉందా ..

**సుభాష్ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి...**

నల్లగొండ వార్త మిర్రర్...



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లకార్జున ఖర్గే చేతిలో ఉందా, గాంధీ కుటుంబ నియంత్రణలో ఉందా అని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్ అనుమానం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎలాంటి ప్రకటన చేసినా అది పార్టీ అంతర్గత వ్యవహారాలా లేదా మరేదైనా అంశమా ఆలోచించాల్సిన విషయమే అని ఎన్ వి సుభాష్ అన్నార. కానీ తెలంగాణలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో పాల్గొన్న ఖర్గే "అసలు మరియు వలస" నాయకుల సమస్యపై %ఋశాజజ% అంతర్గత గొడవలపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు అని, ఖర్గే ఎలక్ట్రికల్ బల్బ్ లాంటి వ్యక్తి అని , దాని స్విచ్ గాంధీ కుటుంబ నియంత్రణలో ఉందని ఆయన ఆరోపించారు.

ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక వాద్రా ఒరిజినల్ లీడర్స్ వర్సెస్ వలసదారుల నాయకుడు సుభాష్ అనే అంశంపై ప్రమేయం ఉన్న నేతలను అణచివేసేందుకు రంగంలోకి దిగినట్లు వచ్చిన వార్తలను ఉటంకిస్తూ పార్టీ ఎన్నికలు నిర్వహించిన తర్వాత కూడా పార్టీ సోనియా గాంధీ మరియు ఆమె కుటుంబ సభ్యుల నియంత్రణలో ఉంది అని ఆరోపించారు.

## కామ్రేడ్ దొడ్డి రాజేష్ కు జోహార్లు



చిట్యాల వార్తా మిర్రర్:

చిట్యాల మండలం పెద్దకావర్తి గ్రామానికి చెందిన ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి రాజేష్ నిన్న మరణించడం జరిగింది ఆయన మృతదేహానికి ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం లు పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ రాజేష్ ఎస్ఎఫ్ఐ నాయకునిగా విద్యార్థి సమస్యల పట్ల చురుగ్గా స్పందించేవాడు నకరేకల్ నియోజకవర్గ సైకిల్ యాత్రలో పది రోజులపాటు పాల్గొని విద్యార్థుల సమస్యల పట్ల పోరాటంలో ముందుండేవాడు అదేవిధంగా చదువుల కోసం నల్గొండ వెళ్లిన తర్వాత నల్గొండ పట్టణ అధ్యక్షుడిగా పనిచేసి విద్యార్థులకు సమస్య వచ్చిందంటే వెంటనే స్పందించి పరిష్కరించడంలో ముందుండే వారన్నారు రాజేష్ మరణం విద్యార్థి యువజన రంగానికి తీరని లోటు అన్నారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి తెలియజేశారు నివాళులు అర్పించిన వారిలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆరూరి శ్రీను ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు వడ్డగాని మహేష్ రామలింగం జోగు నాగరాజు గోలి సాయికిరణ్ జలంధర్ సంజీవ విగ్నేష్ ఆరూరి పవన్ దాసరి శంకర్ శంబయ శశి తదితరులు పాల్గొన్నారు..

## పాదచారులపై కుక్కల దాడి

చిట్యాల వార్తా మిర్రర్:



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. పలు వార్డుల్లో

పాదచారులపై దాడి చేసే గాయపరుస్తున్నాయి. స్కూల్ కి వెళ్తున్న విద్యార్థులపై, చిన్నారులపై కూడా దాడి చేసి గాయపరుస్తున్నాయి. 12వ వార్డు(పెద్దబావి గూడెం) నూనె నందీశ్వర్ అనే విద్యార్థి పిచ్చికుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. కెనరా బ్యాంకు మేనేజర్ కుమారుడి ని కూడా గాయపరిచింధి. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు...

## కెసిఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం రైతుబంధు నిధుల విడుదల ప్రకటన పట్ల హర్షం

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 20

కల్వకుర్తి నియోజకవర్గం కెసిఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు.రైతు బంధు,రైతు భీమా వంటి పథకాలు అమలు చేశారని అన్నారు.ఈ నెల 28 నుండి రైతుల ఖాతాలలో రైతు బంధు నిధులు విడుదల చేస్తామని ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రకటించడం పట్ల గోలి శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, బిఆర్ఎస్

తల కొండ పల్లి కార్యనిర్వాహణ అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి,

నాయకులు రాజశేఖర్, వడ్డేమొని శివకుమార్, బన్నే శేఖర్,సతీష్, సుమన్,గోపి,శ్రీ ఆదివాసీ, చింటూ,శివ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక బకాసురుల ఇష్టారాజ్యం



**అడ్డు చెప్పేవారు లేరు అడ్డుకునేవారు లేరు**

**అనుమతులు పొందకుండానే ఇసుకర రవాణా**

**రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న ఇసుక మాఫియా**

దేవరకొండ డిసెంబర్ 20 వార్త మిర్రర్ ::::

దేవరకొండ నియోజకవర్గం లో ఇసుక బకాసురులు యదేచ్ఛగా అక్రమంగా పట్టణంలో అందరూ చూస్తుండగానే ఇసుకను తరలిస్తున్నారు. దేవరకొండ నియోజకవర్గం లో ప్రభుత్వ ద్వారా ఆన్లైన్లో ఇసుకను కావాలనుకునేవారు డబ్బులు చెల్లిస్తే దేవరకొండ మండలం గొట్టిముక్కల గ్రామం నుండి ఇసుకను తరలిస్తారు. దేవరకొండ నియోజకవర్గం లో గొట్టిముక్కుల నుండి ప్రభుత్వం ద్వారా సరఫరా చేసే గ్రామం ఇదొక్కటే.. ఇసుక మాఫియా రోజురోజుకీ నియోజకవర్గంలో మితిమీరి పోతున్నారు ఒక దేవరకొండ మండలంలోని బండమీది తండా, శత్రు తండా, మొద్దుల గుండుతండా, కాసారం గ్రామాల నుండి రాత్రి పగలు అడ్డు అదుపు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. రోజువారీగా దాదాపుగా 30 నుండి 40 ఇసుకను దేవరకొండ చుట్టుపక్కల ప్రాంతాలకు తరలిస్తున్నారు. వీరిపై ఆయా గ్రామాలలో ప్రజలు వ్యతిరేకించగా వారిని ఇసుక మాఫియా బెదిరిస్తున్నారు.

**రాజకీయ పలుకుబడితో**

**పేట్రే అయిపోతున్న ఇసుక మాఫియా**

అక్రమంగా తరలిస్తున్న ఇసుకను పోలీసులు పలుమార్లు అక్రమంగా తరలించే ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్న ఎటువంటి అడ్డు అదుపు లేకుండా మళ్లీ తర్వాతి రోజు నుండే మొదలు పెడుతున్నారు.. వీరికి స్థానికంగా రాజకీయ పలుకుబడి అధికారుల పలుకుబడితో ఈ అక్రమ ఇసుకరాలను ఇంత బాహాటంగా ఇసుక రవాణా చేస్తున్నారు.. అక్రమంగా తరలించే ఇసుక ట్రాక్టర్లు లు పరోక్షంగా ప్రత్యేకంగా అందవలసిన మురుకులు అందుతున్నాయని వారి వాదన అలాంటప్పుడు వాళ్లది ఇష్టాన్ని ఇష్ట రాజ్యాంగ చెలరేగిపోతున్నారు..

**రిజిస్ట్రేషన్ లేని ఇసుక ట్రాక్టర్లు :::::**

అక్రమంగా తరలించే ఇసుక ను ట్రాక్టర్లు దాదాపుగా 40.. వీటిలో ఆర్టిఏ లెక్కల ప్రకారం ఏ ఒక్క ట్రాక్టర్కు రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్ గాని రిజిస్ట్రేషన్ తో కూడిన అనుమతులు కూడా లేవు.. వీటిని ఆర్టిఏ అధికారులు పట్టించుకోవడం లేదా వాళ్ల దృష్టికి ట్రాక్టర్ షోరూమ్ యజమానులు చేరవేయలేదనేది ప్రశ్నార్థకం. ముఖ్యంగా అక్రమంగా తరలించే ఇసుక ట్రాక్టర్లలను కనీస వయస్సు 18 సంవత్సరాలు నిండని వయసు గలవారు నడుపుతున్నారు.. మిగతా వారికి సక్రమంగా డ్రైవింగ్ లైసెన్స్ ఉందో లేదో కూడా తెలియదు. ప్రధాన రహదారిపై వెళ్తున్నప్పుడు ప్రభుత్వం సూచించిన సూచనలు పట్టించుకోకుండా వేగంతో డ్రైవింగ్ చేస్తున్నారు.. మరియు ఉదయకాల సమయంలో పాఠశాలలకు వెళ్లే బస్సులను ఆటోలను అధిగమిస్తూ వారి ఇష్టానుసారంగా నడుపుతూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు... వీరు కనీస బాధ్యత లేకుండా ఇలా డ్రైవింగ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలు ఎక్కువ ప్రమాధాలు ఎక్కువగా జరుగుతున్నాయి..

**ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ తో తొక్కించారు :::**



ఇటీవల కాలంలో తాటి కోల్ గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను ఆపేందుకు వెళ్లిన తాటి కోల్ ఉపసర్పంచ్ పై దాడికి ప్రయత్నించారు.. అదే అతనుగా ద్విచక్ర వాహనాన్ని వారికి ట్రాక్టర్లతో ధ్వంసం చేశారు.. ఇలా అక్రమంగా తరలించే వారిపై ఆయా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ ఇసుక మాఫియా బకాసురులను వెంటనే నిలిపివేయాలని ఆయా గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు.. అధికారులు వెంటనే స్పందించకుంటే రాబోవు రోజులలో తీవ్ర నష్టం గ్రామ ప్రజలకు కలుగుతుందని వారు వాపోతున్నారు....



## దేవాలయాల అభివృద్ధి కి కృషి చేస్తా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 20



రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ పట్టణంలోని విద్యా నగర్ కాలనీ లో కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి గుడిని అర్చకుల ఆహ్వానం మేరకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించి ఆంజనేయ స్వామి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా కాలనీ వాసులు, అర్చకుల కోరిక మేరకు అభయాంజనేయ స్వామి గుడికి గ్రిల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అర్చకులు ప్రసాద్, మల్లిఖార్జున శాస్త్రి , కాలనీ వాసులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 20



కల్వకుర్తి మండలం కి "శే " విరమళ్ళ జగదీష్ గారి ఇంట్లో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రత మహొత్సవ కార్యక్రమంలో పాల్గొని నవదంపతులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వట్టేపు బాలయ్య,ఎంపీటీసీ మల్లేష్,పెద్దపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, తలకొండ పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,లింగం, భాస్కర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ వడెప్పు శివ , రమేష్, వరికుప్పల రాజశేఖర్,వడ్డెమోని శివకుమార్,సతీష్,సుమన్ నాయక్, బన్నే శేఖర్,గుజ్జరి గోపి, శ్రీ ఆదివాసీ, చింటూ,తదితరులు ఉన్నారు..

## రామ్ రెడ్డి గూడా సర్వేనెంబర్ 48లో మూడెకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వ అధికారులు స్వాధీనం చేసుకోవాలి

ఇబ్రహీంపట్నం, వార్త మిర్రర్ డిసెంబర్ 20 :

ఇబ్రహీంపట్నం మండలం రాంరెడ్డి గూడ రెవెన్యూ సర్వే నెం. 48 లో 3 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమణ దారులు అక్రమంగా ఆక్రమించి లే అవుట్ చేసి అమ్ముకున్నారని ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామ నివాసి చింతాకుల సాయినాథ్ ఆరోపించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే ఇటువంటి భూభాకాసురులను గుర్తించి వెంటనే మోఖా పైకి అధికారులను పంపించి ప్రభుత్వ భూమిని సర్వే చేయించి ఆక్రమణదారుల చెర నుండి ప్రభుత్వ భూమిని విడిపించి, విలువైన భూమిని స్వాధీనం చేసుకోవాలని సాయినాథ్ కోరారు.

## సిఐటియు రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



మిర్యాలగూడ వార్త మిర్రర్

ఈనెల 21 22 23 తేదీలలో సిద్దిపేటలో జరిగే సిఐటియు రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక సిఐటియు కార్యాలయంలో మహాసభల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆరోపించారు .ప్రభుత్వ రంగ సమస్యలను బహుళ జాతి సంస్థలకు బిజెపి ప్రభుత్వం ధారా దత్తం చేస్తుందని విమర్శించారు. 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధన, సంక్షేమం కోసం ఈ మహాసభలో సుదీర్ఘంగా చర్చించనున్నట్లు తెలిపారు. 23వ తేదీన భారీ బహిరంగ సభ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ మహాసభలకు సిఐటి రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు అధ్యక్షత వహిస్తారని కేరళ కార్మిక శాఖ మంత్రి వి. శివన్ కుట్టి, అఖిలభారత అధ్యక్షురాలు కే హేమలత, జాతీయ ఉపాధ్యక్షులు ఎం. సాయిబాబా హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ మహాసభలకు కార్మిక నాయకులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, ఎం రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, గుణగంటి రామచంద్రు,రామారావు, లక్ష్మీనారాయణ, ఎండి గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## హమాలి కార్మికుల సమ్మెకు మద్దతు తెలియజేసిన బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్



ఆలేరు పట్టణంలో ఏఐ టియుసి సివిల్ సప్లైయ్ హమాలి యూనియన్ చేపడుతున్న నిరవధిక సమ్మె కు మద్దతు తెలియజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య గతంలో జరిగిన ఒప్పందాన్ని అమలు చేస్తూ జీవో విడుదల చేయాలని చేస్తున్న సమ్మె కు మద్దతు తెలియజేసారు.సమ్మె నిర్వహిస్తున్న కార్మికులకు పండ్లు అందజేసారు.

## నూతన గ్రామం పంచాయతీ భవనాలకు రాష్ట్రవ్యాప్తంగా 737 కోట్లు నిధులు కేటాయించడం పట్ల హర్షం

**సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో**

**కెసిఆర్ కు పాలాభిషేకం**



యాదాద్రి వార్త మిర్రర్

తెలంగాణ ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీ భవనాలకు 737 కోట్లు కేటాయించడం పట్ల హర్షం ప్రకటిస్తూ కేసీఆర్ కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు శికిలమెట్ల శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పల్లె పట్టణం లాగా అభివృద్ధి చెందుతున్నాయని గ్రామాలు అభివృద్ధితో వెలగాలని కేసీఆర్ చిరకాల గా గుర్తుండిపోయే విధంగా అభివృద్ధి పనులు వేగవంతం చేస్తూ ప్రజల సంక్షేమమే తమ సంక్షేమం అని ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా పరిపాలన ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ ఎస్ టి సర్పంచుల సంఘం నాయకుడు పాండురంగ నాయక్ దేవీలాల్ నాయక్ శంకర్ నాయక్ కత్తుల సురేష్ తదితరుల సర్పంచులు పాల్గొన్నారు

## టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభలకు విద్యాశాఖ మంత్రిని ఆహ్వానించిన జర్నలిస్టు సంఘం నాయకులు



ఇబ్రహీంపట్నం, వార్త మిర్రర్ డిసెంబర్ 20 :ఈనెల 30వ తేదీన టీయూడబ్ల్యూజే 143 జిల్లా మహాసభలను నిర్వహిస్తున్న సందర్భంగా జర్నలిస్ట్ సంఘం నాయకులు టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా విద్యాశాఖమంత్రి సబిత ఇంద్రారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రం అందజేయడం జరిగింది. ఇబ్రహీంపట్నం మండలం కొంగరకలాన్ కల్వకోల్ లక్ష్మీదేవమ్మ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేస్తున్న జిల్లా మహాసభలకు ప్రతి ఒక్క జర్నలిస్టు విధిగా హాజరు కావాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాదం రమేష్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షుడు సత్యనారాయణ, రాజేంద్రనగర్ అధ్యక్షుడు కృష్ణ, మహేశ్వరం అధ్యక్షుడు రాజ్ కుమార్, జిల్లా నాయకులు రాఘవేంద్ర చారి, ఎల్బీనగర్ అధ్యక్షుడు చందర్, సుమన్, వెంకటేష్, రాహుల్, తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# మంత్రిపై కాంగ్రెస్ బిజెపి నేతల ఆరోపణలు అవాస్తవాలు

**మహేశ్వరం బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్**

**సరూర్ నగర్, వార్త మిర్రర్**



విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పై మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ బిజెపి నాయకులు చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని మహేశ్వరం నియోజకవర్గంటిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్ నియోజకవర్గం టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ లోకసాని కొండల్ రెడ్డి సరూర్ నగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బోయిని మహేందర్ యాదవ్ మాజీ కౌన్సిలర్ ధర్పల్లి అశోక్ రంగారెడ్డి జిల్లా రైస్ అసోసియేషన్ మాజీ సెక్రెటరీ పారుపల్లి దయాకర్ రెడ్డి లు అన్నారు. మంగళవారం ఉదయం సరూర్ నగర్ జూనియర్ కాలేజ్ వద్ద వారు విలేకరులతో మాట్లాడుతూ నిన్న సరూర్ నగర్ జూనియర్ కాలేజీలో కనీస వసతులు లేవని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పై వ్యక్తిగతంగా విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. సరూర్ నగర్ కాలేజీ అభివృద్ధి కోసం టాయిలెట్లు.. ఆడిటోరియం.. చుట్టూరా కాంపౌండ్ వాల్.. అదనపు గదులు నిర్మాణం కోసం కోటి,46 లక్షల రూపాయలు మంజూరు చేయించిన సబితా ఇంద్రారెడ్డిని ప్రశంసించాల్సింది పోయి విమర్శించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సరూర్ నగర్ జూనియర్ కాలేజీ విద్యార్థుల సమస్యల గురించి మంత్రి సబితా ఇంద్రా రెడ్డి దృష్టికి తాము తీసుకువెళ్లిన వెంటనే పరిష్కారానికి నిధులు కూడా మంజూరు చేయించారని తెలిపారు . ఈ నిధులు తో అభివృద్ధి చెందితే టిఆర్ఎస్ నాయకులకు మంత్రికి పేరు వస్తుందని ఈర్షతో ఎన్నడూ ప్రజల కోసం పనిచేయని కాంగ్రెస్ నాయకులు. చల్లా నరసింహారెడ్డి.. మల్ రెడ్డి రాంరెడ్డి, దేప భాస్కర్ రెడ్డి. సుధీర్ రెడ్డి లు కేవలం తమ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం బల ప్రదర్శన చేశారని విమర్శించారు. అమాయకులైన విద్యార్థులను రోడ్డుమీదికి తీసుకొని వచ్చి అంగమ సృష్టించడం మంచి పద్ధతి కాదని టిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. చల్ల నరసింహారెడ్డి సొంత గ్రామంలో ఎవరు అడగకుండానే మీర్పేటలో జూనియర్ కాలేజీ మంజూరుచేసిన ఘనత సబితా ఇంద్రాడికే దక్కుతుందన్నారు. సాంకేతిక సమస్యల వల్ల మాత్రమే కాలేజీలో అభివృద్ధి పనులు కొంత ఆలస్యం కావడం జరిగిందని తెలిపారు .. సరూర్ నగర్ కాలేజీలో టెంపరరీగా కాలేజీ విద్యార్థుల వినియోగానికి నాలుగు టాయిలెట్లు ఏర్పాటు చేయమని అధికారులను కూడా మంత్రి ఆదేశించారన్నారు. రెండు మూడు నెలలో సరూర్ నగర్ కాలేజీ అభివృద్ధిలోరూపురేఖలే మారిపోతాయని.. మహేశ్వరం నియోజకవర్గంలోని ఏదో గ్రామంలో నిత్యం అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజల మనలను పొందుతున్న ఇంద్ర రెడ్డి పై వ్యక్తిగత విమర్శలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఏదైనా అభివృద్ధి కార్యక్రమాలు కావాలంటే స్వయంగా జిల్లెలగూడలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ని రోజు ప్రతిరోజు కలవచ్చని టిఆర్ఎస్ నాయకులు హితవు పలికారు... సరూర్నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి కూడా మంత్రి సబిత ఇంద్రారెడ్డిపై వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని గెలిచిన సంవత్సరం నర నుండి ఇప్పటివరకు ఒక్క మంచి పని కూడా చేసిన పాపాన పోలేదన్నారు. సరూర్నగర్ డివిజన్లో.. అలాంటి కార్పొరేటర్ సరూర్నగర్ పట్టణంలో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్న కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని వాట్సాప్ లో ట్విట్టర్ ద్వారా ప్రచారం పొందాలని ప్రయత్నించడం మానుకొని సరూర్ నగర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో కృషి చేయాలని టిఆర్ఎస్ నాయకులు తెలియజేశారు.

# గ్రంథాలయ సంస్థ నూతన పాలక వర్గం పదవి స్వీకారం.



**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...**

రంగారెడ్డి జిల్లా బడంగ్పేట్ యందు తెలంగాణ ప్రభుత్వం చే నూతనంగా నియమింపబడిన పాలకవర్గం పదవి భాద్యతలు స్వీకరించారు. ఇందులో చైర్మన్ గా సత్తు వెంకటరమణారెడ్డి సభ్యులు గా కమటం రాధమ్మ పంతంగి మాధవి దిద్యాల జయమ్మ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ సత్తు వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలను జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలకు చేరువ చేస్తామని అన్నారు మాపై నమ్మకం ఉంచి పదవులను ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించిన విద్యాశాఖ మంత్రికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి జిల్లా ఎమ్మెల్యేలకు జిల్లా ఎంపీ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థను అభివృద్ధి చేయడానికి జిల్లా ప్రజా ప్రతినిధులు అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ వైస్ చైర్మన్ తీగల విక్రమ్ రెడ్డి బడన్గ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఇబ్రామ్ శేఖర్, స్థానిక కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ ఫ్లోర్ లీడర్ విక్రమ్ రెడ్డి కార్పొరేటర్ పెద్దబావి ఆనంద్ రెడ్డి బడంగ్ పేట మీర్పేట కార్పొరేటర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాచకొండ దర్గా కి వసతులు కల్పించండి..



**-ఎమ్మెల్యే కి వినతి అందజేసిన ఉత్సవ కమిటీ సభ్యులు**

**సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్**

రాచకొండ హాజ్రత్ గాలిబ్ షాహిద్ దర్గా ఎంతో పవిత్రమైన స్థలమని,కుల మతాలకు అతీతంగా ఐక్యత భావముతో,భక్తి శ్రద్దలతో జరిగే ఉర్సు ఉత్సవాలను ఘనంగా జరుపుటకు భక్తులకు అన్ని రకాలుగా మౌలిక సదుపాయాలు తెలంగాణ ప్రభుత్వం నిధులు కేటాయించాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి ఉత్సవ కమిటీ తరుపున వినతిపత్రం అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మంగళవారం రోజున రాచకొండ ప్రాంతం లోని చరిత్రత్మక కట్టడాలని అభిరుద్ది చేయుటకు గాను జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి అధికారులతో కలిసి అయన పర్యటించడం జరిగింది.తెలంగాణ 31 జిల్లాల వ్యాప్తంగా హిందూ ముస్లిం లు,ముఖ్యంగా హైదరాబాద్ జంట నగరాల ముస్లిం పెద్దలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని, నిద్ర రాత్రులు జరిపి మొక్కులు తీర్చుకుంటారని ఉర్సు ఉత్సవ కమిటీ, దర్గా ముత్తావాలి లు కలిసి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా దర్గా లో సీసీ కాంక్రిట్ వేయాలని, హైమక్స్ లైట్లు ఏర్పాటు,10 మరుగుదొడ్లు,10 స్నానపు గదుల నిర్మాణం, భక్తులకు మంచి నీటి సౌకర్యం కల్పించాలని, వైద్య క్యాంపు ఏర్పాటు చేయాలనీ, నమాజ్ చేసుకొనుటకు గాను 4 గదుల హాల్ నిర్మాణం చేయుటకు ప్రభుత్వం నుండి తగిన అభిరుద్ది నిధులు కేటాయించి సౌకర్యాలు కల్పించాలని కోరగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి 2023 ఫిబ్రవరి లో జరిగే ఉర్సు ఉత్సవాలకు ముందే పనులు చేస్తామని హామీ ఇచ్చారు.కమిటీ సభ్యులు సంతోషకరమని ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రములో ఉర్సు ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎండీ అక్బర్ అలీ,ముత్తావాలి ఎండీ గులాం నబీ,ఎండీ సులేమాన్,ఎండీ గౌస్,ఎండీ ఇమ్రాన్,ప్రచార కర్త ఏపూరి సతీష్,రాసమళ్ళ యాదయ్య,రత్తుపల్లి యాదయ్య,జక్కిడి చంద్రారెడ్డి, మందుగుల బాలకృష్ణ, మైలారం రాములు,జక్కా నాగ భూషణం,అబ్బానగోని వంశీ, నల్లబోతు యాదగిరి,నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట: మేయర్

**డివిజన్లో 2 కోట్లతో అభివృద్ధి పనులు**



**ఉప్పల్,వార్త మిర్రర్,డిసెంబర్20:** గ్రేటర్ హైదరాబాద్ లో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు.ఉప్పల్ నియోజకవర్గం లోని చిల్కానగర్ డివిజన్లో రూ. 2 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సి సి రోడ్డు,మొత్తం 3 పనులకు మంగళవారం స్థానిక కార్పొరేటర్ బన్నల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జోనల్ కమిషనర్ పంకజ,డిప్యూటీ కమిషనర్ అరుణకుమారి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గ్రేటర్ లో గతంలో కంటే ఎక్కువ అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని,ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు ఎక్కువ నిధులు కేటాయించడం జరుగుతున్నదని అన్నారు.అండర్ పాసులు, సి.ఆర్.ఎం.పి ద్వారా రోడ్ల అభివృద్ధితో పాటుగా ట్రాఫిక్ సమస్య నివారణకు జంక్షన్ అభివృద్ధి చేసి సులభతరంగా వెళ్లేందుకు,పాదచారుల భద్రత కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలు చేపట్టినట్లు వివరించారు.రానున్న రోజుల్లో మరిన్ని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు మేయర్ అన్నారు. కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ నగరంలోని ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రతి ఏరియా అభివృద్ధి జరుగుతుందని,పేద ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించేందుకు ప్రభుత్వం విశేష కృషిలో భాగంగా ఆసరా పెన్షన్లు,దళిత బంధు,షాది ముబారక్,కళ్యాణ లక్ష్మి లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి దేశానికి రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. చిల్కానగర్ డివిజన్ కి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పరుస్తున్నందుకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.చిల్కానగర్ బాలేందర్ షాప్ నుండి 65 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు,మల్లికార్జున నగర్ లో 80 లక్షలతో విడిసిసి రోడ్డు,బీరప్ప గడ్డ కమ్యూనిటీ హాల్ నుండి 55 లక్షల వ్యయంతో విడిసిసి రోడ్డు కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నల ప్రవీణ్ ముదిరాజ్,బజార్ జగన్,ఏదుల్ల కొండల్ రెడ్డి,వి బి నరసింహ,కొక్కొండ జగన్,ఎస్కే అబ్బు బాయ్,అశోక్ చారి,రామానుజన్,పండ్ల కిషన్ గౌడ్,అల్లిబిల్లి మహేందర్,నారాయణరెడ్డి, రామ్ చందర్,రవీందర్ గౌడ్,యాదగిరి,గూడూరి రమేష్,పోచయ్య,రమేష్,సుందర్,శ్రీనివాస్ యాదవ్,బాలేందర్,ఫోటో బాలు,ఫారుక్,శీను నాయక్ నర్సింగ్ నేత,జిల్లాల ప్రవీణ్,పుష్ప రాజ్, సంతోష్,శ్రీకాంత్,బీరప్ప గడ్డ బాలు,శ్యామ్,సుభద్ర, సరిత,సైనజ్,ఆండాలు,లక్ష్మి,సత్యవతి, ఉమా,అంజలి,కనకతార,వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు,కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదునెట్టంబడి ఇరుముడి పూజలకు హాజరైన శ్రీరాములు



**-శబరిమలై వెళ్లే అయ్యప్పలకు ఛార్జీల్లో రాయితీ ఇవ్వాలి**

**-హిందూవుల మనోభావాలను తెలంగాణ ప్రభుత్వం గుర్తించాలి.**

బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే శబరిమలై అయ్యప్ప దర్శనానికి వెళ్లే స్వాములకు బస్సుల్లో 50% రాయితీ ఇచ్చేలా కృషి చేస్తామని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ హామీ ఇచ్చారు.

ఇవాళ బడంగ్ పేట కార్పొరేషన్ రాజీవ్ గృహకల్ప సమీపంలో శ్రీ మారుతీనగర్ కాలనీలో అయ్యప్ప పడిపూజకు హాజరై . గురుస్వాముల ఆశీస్సులు తీసుకున్నారు

అనంతరం కందుకూరు మండలం ముచ్చర్ల శ్రీ అండాలు లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం ఉట్లపల్లిగుట్టపై జరిగిన ఇరుముడి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు శ్రీరాములు. గురుస్వామి సిద్ధాల శ్రీను సహా అయ్యప్పల స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు తేరెటి లక్ష్మణ్ ముదిరాజ్ శ్రీరాములుకు స్వాగతం పలికి దర్శన అనంతరం సత్కరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల ఎంపిపి మంద జ్యోతిపాండు ఊటు మహేందర్ బీజేవైఎం అధ్యక్షుడు లింగం, వెంకటరెడ్డి శ్రీనివాస్ సహా బీజేపీ బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డాగా పాతబస్తీ.. వంగా మధుసూదన్ రెడ్డి



**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...**

చంపాపేట్ డివిజన్ పరిధిలో ఈస్ట్ మారుతి నగర్ కాలనీ నందు జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణ భవనాలను కూల్చి వేస్తుండగా అడ్డుకున్న చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత బస్తీలో నివసిస్తున్న ప్రజలకు ఒక న్యాయం ఇక్కడ ప్రజలకు ఒక న్యాయమని పాతబస్తీలో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయలేని అధికారులు చంపాపేటలో అత్యుత్సాహం చూపటంపై మతలబు ఏమిటని ప్రశ్నించారు అధిక టాక్సు కడుతున్న ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలకు అధికారులు నిర్మాణాలు కూల్చివేయడం సిగ్గుచేటు అని పాత బస్తీలో ఎన్నో అక్రమ కట్టడాలు జరుగుతున్న అక్కడ నిర్మాణాలు పట్టించుకోకుండా ప్రభుత్వం వారికి కొమ్ము కాస్తుంది జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ పోలీసు అధికారులకు మేమెప్పుడూ వ్యతిరేకం కాదు పాతబస్తీలో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులు ప్రజా ప్రతినిధులు నగరంలోని ఇతర ప్రాంతాలలోని నిర్మాణాలను ఎటువంటి సమాచారం లేకుండా కూల్చివేయటం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన గుత్తి శ్రీను ను పరామర్శించిన...నరసింహారెడ్డి



**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...**

మహేశ్వరం నియోజకవర్గం లోని శుభాన్ పూర్ గ్రామ యువ నాయకుడు గుత్తి శీను గతవారం 18 తేదీన రోడ్డు ప్రమాదంలో గాయ పడడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మరియు మాజీ బడంగ్పేట్ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి శీను ను అడ్మిట్ చేసిన హాస్పిటల్ కి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు అధర్య పడకు అండగా మేమున్నామని ధైర్యం చెపీ ఆర్థిక సాయం అందజేశారు

## బాలపూర్ చెఫువుల కబ్జాల వెనిక మంత్రి కుట్ర....

### కొలన్ శంకర్ రెడ్డి



ఈరోజు ఉదయం బడంగుపెట్ కార్పొరేషన్ పరిధిలోని బాలపూర్ గ్రామము పెద్ద చెరువు ను రాష్ట్రప్రభుత్వ వాకింగ్ ట్రాక్ పేరుతో చేరువులో పెద్ద పెద్ద రాళ్లు మట్టి తో పుడుస్తూ చెరువును చిన్నదిగా మార్చడం చేపలు పెంచుకునే కులవృతి దారుల కడుపుకొడుతూ చెరువు లోపల రాళ్లు మట్టి వేస్తుందం పట్ల నిరసనగా బిజెపి మాహేశ్వరం అసెంబ్లీ రాష్ట్ర నేత కొలన్ శంకర్ రెడ్డి బిజెపి శ్రేణులతొ కలిసి సందర్ధించడం జరిగినది చేరువు బయట వేసి అభివృద్ధి చేయాలి కానీ కబ్జాకారులకు మత శక్తులకు కొమ్ముకాసే ప్రయత్నాలకు స్థానిక ఎం ఎల్ ఏ మంత్రి ఆయిన పి సబిత రెడ్డి మనుకోవాలి చేరువు లోపలి భాగంలో నష్టం కాకుండా అభివృద్ధి చేయాలి అని డిమాండ్ చేశారు..

## చిల్కానగర్ లో క్రిస్మస్ సంబరాలు

**ఉప్పల్,వార్త మిర్రర్,డిసెంబర్20:**



క్రిస్మస్ సందర్భంగా చిల్కానగర్ చర్చి పాస్టర్లకు బిఎల్ఆర్ ట్రస్ట్ తరపున బిఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్,ఉప్పల్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మా రెడ్డి కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు మాస శేఖర్ నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బండారి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ కానుకలు, బహుమానాలకు పర్వదినమని,జీసస్ సూచించిన బాటలో నడుచుకోవాలని అని అన్నారు. చిల్కానగర్ పాస్టర్ల అధ్యక్షులు అయిన జేమ్స్ రాజు పాస్టర్ల బృందం ట్రస్ట్ చైర్మన్ లక్ష్మారెడ్డి కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం లక్ష్మారెడ్డి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ బి ఆర్ఎస్ నాయకులు,చిల్కానగర్ పాస్టర్ల సంఘం అధ్యక్షులు జేమ్స్ రాజ్,సెక్రటరీ పీటర్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో చదువు అన్నారెడ్డి

**రూ. 20 లక్షలతో జీపి భవన నిర్మాణ పనులు**

**రూ. 10 లక్షలతో స్మశాన వాటికలో సిసి రోడ్డు నిర్మాణ పనులు**



**మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ముల్కలపల్లి అభివృద్ధిలో ఆ గ్రామ సర్పంచ్ చదువు అన్నారెడ్డి తన ధైన శైలిలో దూసుకెళ్తున్నారు. గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ. 20 లక్షలను మంజూరు చేయించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అలాగే స్మశాన వాటికను ముల్కలపల్లి వాగు చెంత నిర్మాణం చేశారు. అయితే వర్షాకాలంలో వాగువస్తే స్మశాన వాటికలో అవస్థ పడాల్సి వస్తుందని భావించి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి చొరవతో అమరధామం చుట్టూ రూ. 10 లక్షలతో సిసి రోడ్డు లాంటి పనులు చేశారు. దీంతో సమస్య లేకుండా అవుతుందని జనం అంటున్నారు. ఇంతకుముందు కూడా గ్రామాభివృద్ధి పట్ల సర్పంచ్ తీసుకుంటున్న చర్యలను ప్రజలు అభినందిస్తున్నారు.

## కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 11వ వర్ధంతి ...

**పాల్గొన్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి...**



**నల్లగొండ జిల్లా వార్త మిర్రర్...**

కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో %చీ.+% కాలేజీ, కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ జూనియర్ కాలేజీ మరియు ప్రభుత్వ మహిళా కాలేజీలలో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ఈ మూడు కాలేజీల్లో మౌళిక వసతుల కోసం ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ తరుపున యాభై లక్షల (50,00,000/-) రూపాయల అందజేసిన భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు మల్రి నిరంజన్ రెడ్డి ,తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటికాల చిరంజీవి , నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ , కోమటిరెడ్డి అభిమానులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు..

## నేడు చంద్రబాబు కి చౌటుప్పల్ లో ఘన స్వాగతం

**-టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్**



**సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్**

తెలుగుదేశం పార్టీ భారీ బహిరంగ సభకు చౌటుప్పల్ మీదుగా ఖమ్మం వెళుతున్న టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకు నేడు చౌటుప్పల్లో ఘన స్వాగతం పలుకుతున్నట్టు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ జక్కలి ఐలయ్య యాదవ్ తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో 9 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా ఉన్న చంద్రబాబు నాయుడు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో తెలంగాణ ప్రజల్లో బలమైన ముద్ర వేసుకున్నారని అన్నారు. నీతివంతమైన పారదర్శకమైన పరిపాలన అందించిన తెలుగుదేశం పార్టీని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఎన్నో ఆశలు ఆకాంక్షలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ కొందరి స్వప్రయోజనాల కోసమే పరిపాలన సాగిస్తున్నారని ఆరోపించారు . నాడు ప్రవేశపెట్టిన పథకాలను నేడు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు టిడిపి హయంలో అన్ని వర్గాల ప్రజలు ఆత్మగౌరంతో బతికేయమని చెప్పారు. భావితరాల భవిష్యత్తు కోసం నాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కృషి చేస్తే నేడు కేసీఆర్ కుటుంబ భవిష్యత్తు కోసం ఆరాటపడుతున్నారని విమర్శించారు. ఆనాడు చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల ప్రపంచంలోనే హైదరాబాద్ గొప్ప సిటీగా అవతరించిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం అవసరం ప్రజలకు ఉందన్నారు. ఖమ్మంలో జరిగే తెలుగుదేశం పార్టీ భారీ బహిరంగ సభ కు వస్తున్న టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చౌటుప్పల్ పట్టణంలో ఘన స్వాగతం పలుకుతామని పేర్కొన్నారు. ఖమ్మం సభ అనంతరం రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పుల సంభవించిన ఉన్నాయని రాబోయేటువంటి రోజుల్లో తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలక కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్,సీనియర్ నాయకులు చిలువేరు నరసింహ,ముత్యాల విజయ్,అవ్వారి సుబ్బారావు, జరూపుల రఘు,లాలు తదితరులు పాల్గొన్నారు.

# సి ఎస్ సోమేశ కుమార్ ను కలిసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జెడ్పిటిసి దశరథ్ నాయక్

**కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 20**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రంలోని హనుమాస్ పల్లి మరియు పరిసర గ్రామాలు ఎక్స్ ఫ్లో ఫ్యాబ్ మెటల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ ద్వారా ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి సీఎస్ సోమేశ్ కుమార్ ని కలిశారు. ఈ ఫ్యాక్టరీ ద్వారా ప్రతిరోజు వెలబడుతున్న భారీ శబ్దంతో పరిసర గ్రామాల్లో ఉన్న ఇండ్లు బీటలు పడుతున్నాయని, గర్భిణీ స్త్రీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ శబ్దాలతో హార్ట్ పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ ఫ్యాక్టరీని ఎట్టి పరిస్థితుల్లో మూసివేయాలనే డిమాండ్ ప్రజల నుండి తీవ్ర స్థాయిలో వస్తుందని వివరించారు. అనంతరం ఫ్యాక్టరీ ద్వారా ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని సోమేశ్ కుమార్ కి అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సోమేశ్ కుమార్ త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చేపడతామని హామీ ఇచ్చారని జెడ్పిటిసి వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్ రైతు కోఆర్డినేటర్ వీరయ్య ఎంపిటిసి గోపాల్ సర్పంచ్ యాదయ్య ఉప సర్పంచ్



శారదా పాండు రాజు భిక్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దుబాయిలో జీవనది ఫౌండేషన్ నైలు నది పురస్కారాలు.




**వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 20.**

ముఖ్య అతిథిగా తోట రామ్ కుమార్.

జీవనది ఫౌండేషన్,శ్రీ సద్గురు ఓల్డేజ్ హోం హైదరాబాద్ వారు సంయుక్తంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశంలోని దుబాయిలో నైలు నది పురస్కారాలను మంగళవారం పలువురు సామాజిక సేవకులకు,కళాకారులకు,గాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా దుబాయిలో ప్రముఖ వ్యాపారవేత్త,కార్యక్రమం ముఖ్య అతిథి,నైలు నది ముఖ్య పురస్కార గ్రహీత తోట రామ్ కుమార్ మాట్లాడుతూ నదీ జలాలను పరిరక్షించాలనే సంకల్పంతో అవగాహన కల్పిస్తున్న జీవనది ఫౌండేషన్ ఫౌండర్ లక్ష్మి దుర్గ ఎంతో అభినందనీయురాలని అన్నారు. మనుషుల నిర్లక్ష్యంతో జీవనదులలో కూరుకుపోయిన చెత్తను,పురాతన ఆలయాలను శుభ్రపరచడం లాంటి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్న జీవనది ఫౌండేషన్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి అని తోట రామ్ కుమార్ సూచించారు. ఈసందర్భంగా దుబాయిలో నివశిస్తున్న పలువురిని ఘనంగా సత్కరించి,మెమొంటోతో అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్, దుబాయ్ ఇండియా సింగర్ మల్లేష్ కోరెను, న్యాయవాది అనురాధ,జీటిడబ్ల్యూసీపి అధ్యక్షుడు జువ్వాడి శ్రీనివాస్ రావు, సంప్రదాయం కోర్ మెంబర్ ధర్మరాజు,శాస్త్రీ శ్రీనివాస్, దినేష్ ఉగ్గిన,గుర్రం పూర్ణాశాంతి,స్రవంతి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

## ఊపిరి సలపని ' మోడల్ ' లో విద్యాభ్యాసం

### కోర్కిశాల విద్యార్థుల అవస్థ



**మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్**

పేరుకే అది మోడల్ పాఠశాల అని చెప్పుకోవడం తప్ప గంపెడు అవస్థలు పడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితి ఇది. మొగుళ్లపల్లి మండలం కోర్కిశాల గ్రామ మోడల్ స్కూల్లో నెలకొన్న దైన్యస్థితి. అక్కడ ఆరవ తరగతి నుంచి పదవ తరగతి, ఇంటర్ వరకు విద్యాభ్యాసం కొనసాగుతుంది. అయితే ఆ పాఠశాల ఆవరణం అంతా చిన్న అడవిని తలపిస్తుంది. తుంగ, గడ్డి మొక్కలు, ఇతరాత్ర మొక్కలు పాఠశాల ఆవరణం అంతా ఆక్రమించాయి. మధ్యాహ్న భోజనానికి వండేందుకు ప్రత్యేక వంటశాల లేక పాఠశాలలోని విద్యార్థులు విద్యను అభ్యసించే రూముల ప్రక్కకు వంట చేస్తుంటారు. దాంతో తరగతి గదుల్లో పొగ చూరి ఊపిరి సలపని స్థితిలో విద్యను అభ్యసించాల్సి వస్తుందని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్కడ పారిశుద్ధ్యనికి ప్రాధాన్యత లేదు. తుంగలు, తుప్పలు చిత్తడవిని తలపిస్తూ విష పురుగులకు నిలయంగా ఆ పాఠశాల మారిందని చెప్తున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

### పోలీస్ నియామకాలలో

## అభ్యర్థులకు ఇబ్బంది కరంగా ఉన్న నిబంధనలను రద్దు చేయాలని యువజనకాంగ్రెస్ డిమాండ్

**దేవరకొండ డిసెంబర్ 20 వార్త మిర్రర్**

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశానుసారం, జిల్లా అధ్యక్షులు రాజా రమేష్ సూచనతో మేరకు దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ఆధ్వర్యంలో

మంగళవారం నాడు దేవరకొండ డిఎస్పీ నాగేశ్వర్ రావు కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పోలీస్ నియామకాలలో అభ్యర్థులకు ఇబ్బందికరంగా ఉన్న 9 అంశాలతో కూడిన డిమాండ్ లను తెలియజేస్తూ వినతి పత్రం అందించారు.. ఈసందర్భంగా నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కొర్ర రామ్ సింగ్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువతను గత ఎనిమిది ఏండ్లు గా ఉద్యోగ నోటిఫికేషన్ లు జారీ చేస్తామని కాలం గడుపుతున్నరని ,వారి జీవితాలతో చాలగటం ఆడుతున్నరని, వారు తెలిపారు.. ఈమధ్య కాలంలో నామ మాత్రంగా ప్రకటించిన పోలీస్ ఉద్యోగాలలో నియమాలకు సంబందించి ఎన్నడు లేని విధంగా లేనిపోని నిబంధనలు పెట్టి తుతూ మంత్రంగా ఎంపిక చేయాలనీ ప్రభుత్వం చూస్తుందని ఏద్దేవా చేశారు.

పరీక్షల లో జరిగిన లోటుపాట్లని సరిదిద్దుకోని అభ్యర్థుల కు ప్రభుత్వం చిత్తశుద్ధితో న్యాయం చేయాలని డిమాండ్



చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ. ఉమేర్ ఖాసీం, నియోజకవర్గం ఉపాధ్యక్షురాలు కొర్ర గౌతమి,ప్రధాన కార్యదర్శి సుజిత్ యాదవ్, నియోజకవర్గం నాయకులు అశోక్ గౌడ్, ముకురోజు రాజు, పెద్దిశెట్టి మహేందర్, మంగ్యా నాయక్, దుబ్బ చరణ్, కేతావత్ సుభాష్, సాయి రాథోడ్, చేపూరి కార్తీక్, ఖదీర్, సేవా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# 2023 క్యాలెండర్ ని ఆవిష్కరించిన జడ్పిటిసి అనురాధ పత్య నాయక్

**అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 20**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీ శ్రీ లక్ష్మీ మెడికల్ జనరల్ స్టోర్ మహాలక్ష్మి హాస్పిటల్ నూతన సంవత్సరం 2023 క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఆమనగల్లు జడ్పిటిసి నేనావత్. అనురాధ పత్య నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల. రాములు యాదవ్,అమనగల్ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క. నిరంజన్ గౌడ్. బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి. ఏ ఎం సీ డైరక్టర్ రమేష్ నాయక్,మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లండం.



యాదయ్య, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు పూసల భాస్కర్, జంతుక. కిరణ్, బద్దు నాయక్, శేఖర్, అంజి, మహేష్,గణేష్ నాయక్, వసపుల. మదన్ మోహన్, ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకులను పంపిణీ చేసిన మంత్రి మల్లారెడ్డి

**ఘట్కేసర్,వార్త మిర్రర్,డిసెంబర్20:**



మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్,ఫిరజాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ల కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవులకు అందజేస్తున్న క్రిస్మస్ గిఫ్ట్ ప్యాక్ ల పంపిణి కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్లు బుచ్చి రెడ్డి, వెంకట్ రెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ దయాకర్ రెడ్డి,డిప్యూటీ మేయర్లు లక్ష్మి గౌడ్,శివ గౌడ్, కార్పొరేటర్లు,కో అప్షన్ సభ్యులు,నాయకులు, క్రైస్తవ సోదరాసోదరిమనులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పోచారం,ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలలోని శివాస్ గార్డెన్,నారాయణ ఫంక్షన్ హల్ లో జరిగిన క్రిస్మస్ గిఫ్ట్ ప్యాక్ ల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు కొండల్ రెడ్డి, పావని జంగయ్య యాదవ్,వైస్ చైర్మన్లు రెడ్యానాయక్,మాధవరెడ్డి,కౌన్సిలర్లు,కో అప్షన్ సభ్యులు,పార్టీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,నాయకులు,క్రైస్తవ సోదరాసోదరిమనులు తదితరులు పాల్గొన్నారు.

## కూలుతున్న కప్పు.. విద్యార్థుల పాలిట ముప్పు



### జడ్పీ ఎస్ ఎస్ పాఠశాల దయనీయ స్థితి

**మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్**

శిధిలమైన ఆ పాఠశాల భవనం పైకప్పు పెచ్చులు ఊడుతున్నాయి. వాటిని చూసి విద్యార్థులు భయం నీడలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విద్యనభ్యసిస్తున్నారు. పై కప్పు ద్వారా తమకు ముప్పు ఉందని తెలిసి బిక్కుబిక్కుమంటూ విద్యభ్యసిస్తున్నారు. ఇదంతా మారుమూల గ్రామంలోని పాఠశాలది కాదు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ దైన్యస్థితి. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివే విద్యార్థులు ఆ భవనం ఎప్పుడు కూలుతుందోననే భయంతో పాఠశాలకు హాజరవుతున్నారు. పరిస్థితి తెలిసిన పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నీరటి మహేందర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఇప్పటివరకు స్పందన కరువని ఆరోపించారు.

విద్యార్థుల ప్రాణాలు పోతే తప్ప స్పందించరా అంటూ తీవ్రంగా విమర్శించారు. ఒకవైపు ప్రభుత్వం మన ఊరు- మనబడి అనే నినాదంతో పాఠశాలకు కనీస వసతులు కల్పిస్తుంది. ఈ క్రమంలో శిథిలమైన పాఠశాల భవన దుస్థితి పట్ల అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. కాగా పాఠశాల భవన శిధిలావస్థను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు వేరే పాఠశాలకు పంపించాలని ఆలోచిస్తున్నారు.

బుధవారం 21
డిసెంబర్ 2022
వార్తా మిర్రర్

# పెంచిన సివిల్ సప్లై, హమాలి కార్మికుల రేట్ల ఒప్పంద జీవో ను వెంటనే విడుదల చేయాలి

**– ఏఐఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ వలమల్ల ఆంజనేయులు**

**దేవరకొండ డిసెంబర్ 20 వార్త మిర్రర్ ::::**

సివిల్ సప్లై హమాలి కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం పెరిగిన రేట్ల ఒప్పంద జీవోను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఏఐటియుసి సివిల్ సప్లైస్ కార్పోరేషన్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దేవరకొండ సివిల్ పై గోడౌన్ ముందు గత 7రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మద్దతు తెలిపి అనంతరం ఆయన మాట్లాడుతూ... సివిల్ ఎప్లై కార్పొరేషన్ కార్మికుల వేతన ఒప్పందం డిసెంబర్ 2021 తో ముగిసిన జనవరి ఒకటో తేదీ నుండి నూతన ఒప్పందం అమల్లోకి రావలసి ఉన్న నేటికీ ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆయన అన్నారు. యూనియన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై కార్పొరేషన్ పైన ఒత్తిడి చేసిన సందర్భంలో గత ఆగస్టు నెలలో రాష్ట్ర కమిషనర్ కార్యాలయంలో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో చర్చలు జరిగి ఒప్పందం కుదిరిందని, కుదిరినట్లు వంటి ఒప్పందం జీవో రూపంలో రావలసిన 4 నెలలుగా జీవో ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేయడాన్నీ నిరసిస్తూ గత 7రోజులుగా సమ్మె బాట పట్టరాని వారి సమ్మెతో అంగన్వాడి, ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ మరియు ప్రభుత్వ పాఠశాలకు, రేషన్ షాపులకు సరఫరా కావలసినటువంటి సరుకులు సరఫరా కాక విద్యార్థులు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కరోనావంటి కష్టకాలం కూడా సివిల్




సప్లై అమాలి కార్మికులు మొక్కవోని ధైర్యంతో పని చేశారని కావున వారి యొక్క సేవలను గుర్తించి ప్రజలను మరియు విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వెంటనే సివిల్ సప్లై అమాలి కార్మికులకు గతంలో ఇచ్చినటువంటి పెరిగిన రేట్ల ఒప్పంద జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి బొడ్డుపల్లి అర్జున్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు ఏశామోని మల్లేష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఉపాధ్యక్షురాలు బాసవాడ శైలజ, మండల కార్యదర్శి పెనీవెల్లి శివ సివిల్ సప్లై హమాలి యూనియన్ నాయకులు బుషరాజు మహేష్,ఎల్లయ్య, అంజి, గణేశ్, శ్రీను, రమేష్, శివ, అనిల్, వెంకటేశ్, నగేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు....

## ఎం నిర్మలకు 35వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 20**



రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి మంగళపల్లి గ్రామంలో ఎం నిర్మలకు 35 వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్. వైస్ ఎంపీపీ అనంతరెడ్డి. మంగళపల్లి గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ లకు 52 % రిజర్వేషన్ పెంచాలని కోటి సంతకాలు సేకరణ

**నాగర్ కర్నూల్ జిల్లాతెలీకపల్లి వార్త మిర్రర్ 20/12**



తెలకపల్లి మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ 52% పెంచాలని కోటి సంతకాల సేకరణ నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ సమాజంలో నూటికి 52శాతంగా ఉన్న %దీజ%లకు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా దామాషా ప్రకారం 52శాతం రిజర్వేషన్స్ ను ఇవ్వాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర వ్యాప్తంగా %దీశ్రా% పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేపట్టిందని,మన మెంతో మనకాంత వాటా ఇవ్వాల్సిందే అనే నినాదంతో అందరూ స్వచ్ఛందంగా వచ్చి, మీ మద్దత్తు తెలియజేయండి అని కోరారు

ఈ కార్యక్రమంలో తెలకపల్లి బిఎస్పి సీనియర్ నాయకులు మొగులాలు, తెలకపల్లి బిఎస్పీ టౌన్ అధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు సందీప్, శివ,రాజేంద్ర బాబు, జమ్మిస్తాపూర్ బీఎస్పీ గ్రామ ఉపాధ్యక్షుడు రమేష్, సైదులు, ఏకలవ్య,శివ తదితరులు పాల్గొన్నారు

## టెంపుల్ సిటీగా రాచకొండను చేసుకుందాం..

**ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

**సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్**



టెంపుల్ సిటీగా రాచకొండను పురాతన కట్టడాల గుళ్ళు గోపురాలను గుర్తించుకొని రాచకొండలోని మెట్ల బావి, ప్రాచీన శివాలయాన్ని అభివృద్ధి చేసుకుందామని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేల సత్పతి అన్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ గుట్టల్లో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జాయింట్ కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా అటవీ అధికారి పద్మారాణి పర్యటించారు.

700 సంవత్సరాల క్రితం రాచకొండను రాజధానిగా నిర్మించుకొని పద్మనాయక రాజులు పరిపాలన సాగించారు. అప్పట్లో ప్రజల సౌకర్యార్థం అనేక దేవాలయాలు, మెట్ల బావులు, కొలనులు, చెరువులు నిర్మించారు. శతాబ్దాలు గడుస్తుండడంతో నాటి దేవాలయాలు, ఇతర నిర్మాణాలు, మెట్ల బావులు, శిథిలావస్థకు చేరుకున్నాయి.పురాతన ఆలయాలను, మెట్ల బావులను ఇటీవల తెలంగాణ ప్రభుత్వం పునరుద్ధరణ కార్యక్రమాలను చేపట్టింది. వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. ఈ క్రమంలో రాచకొండలోని మెట్ల బావిని పునరుద్ధరణ అంశం పరిశీలనకు మంగళవారం వారు పర్యటించారు.మెట్ల బావితోపాటు పక్కనే శిథిలావస్థలో ఉన్న శివాలయాన్ని, లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని సందర్శించి పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 30 లక్షల రూపాయలతో మెట్ల బావిని త్వరలోనే పునరుద్ధరణ పనులు చేపడతామన్నారు.పది సంవత్సరాల క్రితం భారీ శివలింగం రాచకొండలో బయటపడిందని, అప్పటినుంచి తాత్కాలికంగా ప్రతిష్టాపన చేసి భారీ శివలింగం వద్ద భక్తులు పూజలు చేస్తున్నారని, శివాలయాన్ని సైతం అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రకటించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాచకొండను మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. పర్యటనలో అటవీ రేంజ్ అధికారి దేవిలాల్, ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్‌చందర్ రెడ్డి, జడ్పీటీసీ వీరమల్ల భానుమతి వెంకటేశం, సింగిల్ విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు దోనూరు జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మన్నే ఇంద్రసేనారెడ్డి, బాలు నాయక్, ఎంపీడీవో రాములు,రాచప్ప సమితి అధ్యక్షులు కార్యదర్శులు బద్దుల కృష్ణ కుమార్, సూరపల్లి వెంకటేశం,సభ్యులు కదారి అంజిరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బడుగు బలహీన మైనార్టీ వర్గాల పిల్లలకు కేసీఆర్ పాలనలో ఉన్నత విద్య

**తాజ్పూర్ టిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్**

**యాదాద్రి వార్త మిర్రర్ :**



తెలంగాణలో గత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్లనే బడుగు బలహీన వర్గాల పిల్లలు విద్యలో వెనుకబాటుకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాకముందు 19 బిసి గురుకులాలు ఉంటే స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ 310 బీసీ గురుకులాలు ఏర్పాటు చేశారని తెలిపారు సీఎం కేసీఆర్ విద్యార్థులకు మేనమామల రూపాయి ఖర్చు లేకుండా చదివిస్తున్నారని అన్నారు భవిష్యత్తులో ఉపాధి ఉద్యోగ అవకాశాలను దృష్టిలో పెట్టుకొని కొత్త కోర్సులను మహిళా డిగ్రీ వ్యవసాయ కళాశాలలతో ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు తాజ్పూర్ టిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్..

## చిలుకానగర్లో అభివృద్ధి పనుల్లో ప్రోటోకాల్ రగడ

**ఉప్పల్,వార్త మిర్రర్,డిసెంబర్20:**

ఉప్పల్ నియోజకవర్గం చిలుకానగర్ లో రెండు కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసే కార్యక్రమాలకు విచ్చేసిన నగర మేయర్ గద్వాల విజయలక్ష్మికి చేదు అనుభవం ఎదురైంది.మేయర్ విజయలక్ష్మిని స్థానిక భారాస నేతలు అడ్డుకున్నారు.స్థానిక ఎమ్మెల్యేని పిలవకుండా మేయర్ ఎలా శంకుస్థాపనలు చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.మేయర్ తో వాగ్వాదానికి దిగిన ఉప్పల్ బీఆర్ఎస్ నేతలు.

జిహెచ్ఎంసి మేయర్ ప్రోటోకాల్ పాటించట్లేదంటు నిరసన దిగిన ఉప్పల్ బీఆర్ఎస్ నేతలు.ఉప్పల్ ఎమ్మెల్యే,మేయర్ రెండు వర్గాల పోటా పోటీగా నినాదాలు చేశారు.బీఆర్ఎస్ కార్యకర్తలపై జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి అసహనం వ్యక్తం చేశారుజిహెచ్ఎంసి నిధులతో చేస్తున్న కార్యక్రమాలకు ఎమ్మెల్యేని పిలవాల్సిన అవసరం లేదంటూ ఆగ్రహించారు.ప్రోటోకాల్ తో తనకు సంబంధం లేదని,అది అధికారుల పని అంటూ వెనుతిరిగిన మేయర్ విజయలక్ష్మి.జిహెచ్ఎంసి మేయర్ తీరుకు వ్యతిరేకంగా చిలుక నగర్ లో బీఆర్ఎస్ కార్యకర్తల ఆందోళనకు దిగారు.

## వింగ్ గాడ్ ఫెలోషిప్ చర్చిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**వార్తా మిర్రర్ డిసెంబర్ 20**

ఆమనగల్లు మండలంలో లివింగ్ గాడ్ ఫెలోషిప్ చర్చిలో చర్చి ఫాదర్ జాన్ సన్ గారి ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకల్ని జరిపారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని యేసుక్రీస్తును ఎంతగానో ఆరాధించారు చిన్నారుల నృత్యాలు ప్రజలను ఆటపాటలతో ఆకర్షించారు క్రీస్తు జన్మ ఈ లోకానికి శాంతి సందేహాన్ని తెచ్చిందని తెలియజేశారు అనంతరం మందిరంలో క్యాండిల్ లైటింగ్ కేక్ కటింగ్ చేశారు ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ రెవ వి జాన్ సన్ ప్రకాష్ పీటర్ ఏలిసా డేవిడ్స్ రాబర్ట్ బిక్షపతి అహరోన్ రాములు ప్రవీణ్ ప్రేమ్ విక్టర్ జకరయ్య ఇమాన్యుల్ మహేష్ జయరాజ్ ప్రశాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నార

## ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ ను కలిచిన బీసీ నేత పోలేపల్లి ప్రశాంత్

**వార్త మిర్రర్, కల్వకుర్తి,**



ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ ను హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో బీ.సీ విద్యార్థుల హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలేపల్లి ప్రశాంత్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో పోలేపల్లి ప్రశాంత్ ఎన్ ఎస్ యు ఐ తీర్థం పుచ్చుకొను ఉన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ ను కలిశారు. ఆయన పార్టీ విధి, విధానాలతో పాటు నియమాల్ని తెలియపరిచారు. ఈనెల 27వ తేదీన పెద్ద సంఖ్యలో యువకులతో కలిసి బాల్మూర్ వెంకట్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ యు ఐ తీర్థం పోలేపల్లి ప్రశాంత్ తీసుకానున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన అఖిల్ కు ఆర్థిక సహాయం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్



**కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 20**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం టాకరాజ్ గూడ తండాకు చెందిన అఖిల్ వాహన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఎస్ వి ఎస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తన అనుచరుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ బాధిత కుటుంబ సభ్యులకు తన అనుచరులు సాయి కుమార్ విజేందర్ పవార్,విజేష్ నాయక్ ద్వారా 11000 ఆర్థిక సహాయాన్ని అందచేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రూప్ సింగ్ ,నరేష్,పాండు, ప్రేమ్,బలరాం,పుల్య తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలోశ్రీమతి సంధ్యారెడ్డి కి ఆత్మీయసన్మానం




**దేవరకొండ డిసెంబర్ 20 వార్త మిర్రర్ ::::**

స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సేవాసదనం లో మంగళవారం నాడు జరిగిన సమావేశంలో దేవరకొండ మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమ అధ్యక్షులురాలు శ్రీమతి సంధ్యారెడ్డి కి

ఇటీవల కర్ణాటక రాష్ట్రంలో కమల సాహు చేతుల మీదుగా జాతీయ సినియర్ సిటీజన్ సేవా అవార్డు అందుకున్నారు..ఈ సందర్భంగా పెన్షనర్స్ సంఘం దేవరకొండ వారు ఘనంగా శాలువ, మెమంటోలతో సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి మాట్లాడుతూ సంధ్యరెడ్డి సేవలను కొనియాడారు.గత 30సంవత్సరాలనుండి మహిళా మండలి అధ్యక్షురాలుగా, సామాజిక సేవా కార్యకర్తగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు అన్నారు. దేవరకొండ పట్టణంలో ఆమె ఆధ్వర్యంలో వృద్ధ ఆశ్రమంను ప్రారంభించి ఆ ఆశ్రమాన్ని ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా నిర్వహిస్తున్నారని వారు తెలిపారు.. మహిళలు ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చునని అనే పదానికి శ్రీమతి సంధ్యారెడ్డి నిర్వచనం అని వారు అన్నారు..ఈ కార్యక్రమంలో కోశాధికారి పంగునూరి లింగయ్య, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఇజాక్, వనం బుచ్చయ్య, పగిడిమర్రి సత్యమూర్తి, మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, మునిని వీరయ్య తదితరులు పాలుగోన్నారు

## చర్చి అభివృద్ధి కొరకు 50.000 రూ"అందజేసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



**హైదరాబాద్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 20**

హైదరాబాద్ ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణ రెడ్డి హైదరాబాద్ లోని తమ నివాసంలో చారకొండ మండలం గోకారం గ్రామ పంచాయతి పాస్టర్ శ్రీశైలం నిర్వహిస్తున్న చర్చి అభివృద్ధి పనులకు మరియు రానున్న క్రిస్మస్ పండుగ సందర్భంగా 50,000/- ల రూపాయలను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తమ వంతుగా అందించారు. అనంతరం స్వతహాగా వికలాంగుడైన శ్రీశైలం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలను అభినందించారు..

## ఎం నిర్మలకు 35వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 20**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి మంగళపల్లి గ్రామంలో ఎం నిర్మలకు 35 వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్. వైస్ ఎంపీపీ అనంతరెడ్డి. మంగళపల్లి గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు